17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 5 జులై 2024 | పేజీలు 10

## ఎన్టీఆర్ ఇండోర్, ఔట్ డోర్ స్టేడియం కలెక్టర్ పరిశీలన



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పంలో గల ఎన్టీఆర్ ఇండోర్, ఔట్ డోర్ స్టేడియంను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి గురువారం సాయంత్రం పరిశీలించారు. ఎన్టీఆర్ ఇండోర్, ఔట్‌డోర్ స్టేడియంలో గల వసతులను పరిశీలించి క్రీడాకారులు ఆడుకునేందుకు వీలుగా మైదానాన్ని సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు, కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు, నాయకులు మునిరత్నం, డా.సురేష్ సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఆదర్శప్రాయుడు అల్లూరి



అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జేసీ ధ్యాన చంద్ర, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:**

దేశభక్తి లక్ష్యంగా స్వాతంత్రం కోసం ఉద్యమించి తన ప్రాణాన్ని సైతం త్యాగం చేసిన అల్లూరి సీతారామరాజు ఆదర్శప్రాయపడని జిల్లా కలెక్టర్, ఎస్పీ, కమిషనర్ కొనియాడారు. స్వతంత్ర సమరయోధులు అల్లూరి జయంతి ఉత్సవాలను ఆయా అధికారుల కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా కలెక్టెట్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అల్లురి సీతారామరాజు చిత్రపటానికి కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, జేసీ ధ్యానచంద్ర, నగరపాలక సంస్థ కమిషనర్ అదితి సింగ్ పూలమాలవేసి ఘననివాళులర్పించారు. వారు మాట్లాడుతూ మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తి ఎనలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇంఛార్జి అధికారి చంద్ర శేఖర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య పాల్గొన్నారు.

**అల్లూరి అందరికీ ఆదర్శం...** ప్రజలకోసం బ్రిటీషు వారిపై పోరాడిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అందరికీ ఆదర్శనీయులని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా నిర్వహించారు. ఎస్పీ క్యాంపు కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం ధర్మాన్ని కాపాడుకునే క్రమంలో ప్రాణత్రాగాల చేసిన మహనీయులను స్మరించు కోవడం ప్రతి భారతీయుని ప్రాథమిక ధర్మమన్నారు. మన్యం ప్రజల దీనస్థితిగతులను చూసి బ్రిటిష్ అధికారుల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడి ప్రజల కోసం తన ప్రాణాలర్పించిన మహనీయుడు శ్రీఅల్లూరి సీతారామ రాజు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకట్రావు పరిపాలన, శ్రీనివాసరావు అదనపు ఎస్పీ ఆర్మ్‌డ్ రిజర్వ్ డిఎస్పీలు రవీంద్రారెడ్డి, చిరంజీవి, ఆర్‌ఐలు ఆర్‌ఎస్‌ఐలు పాల్గొన్నారు.

**టాస్క్ ఫోర్సులో అల్లూరి జయంతి...**

ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు కార్యాలయంలో గురువారం అల్లూరి సీతారామరాజు 126వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పీ.శ్రీనివాస్ అల్లూరి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ అన్యాయం, దోపిడీలపై

మిగతా 2లో

## కుప్పం ప్రజాసమస్యల పరిష్కార వేదికకు
# 600 వినతులు

రెవెన్యూకు అత్యధికంగా 436 ఫిర్యాదులు

రెవెన్యూ సమస్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించండి

అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను చేరవేయండి... జిల్లా కలెక్టర్



**కుప్పం, మేజర్‌న్యూస్:**

రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను సంబంధిత మండలాల తహశీల్దార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. గురువారం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్‌తో కలసి కుప్పం ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కారవేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. జేసీ పి.శ్రీనివాసులు, డ్వామా, డిఆర్డిఏ పిడిలు ఎన్.రాజశేఖర్, తులసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి 600 వినతులు అందగా అందులో అత్యధికంగా 436 రెవిన్యూ సంబంధిత వినతులు అందాయన్నారు. వీటితో పాటు డిఈఓ5, ఆర్‌టిఐ 2, ఎస్‌ఈ ఇరిగేషన్ 3, పిడి డిఆర్‌డిఏ 16, ఎంపీడీఓ 15, డిఎస్‌ఓ 18, హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్3, ఈడి బిసి వెల్ఫేర్ 1, పిడి హౌసింగ్ 27, ఎస్‌ఈ ఆర్ అండ్ బి 2, దేవాదాయశాఖ 3, వికలాంగుల సంక్షేమ శాఖ 3, డిప్యూటీ ఈఓ 1, డిఎల్‌డిఓ 3, సబ్ రిజిస్టర్ 1, పిడి ఐసిడిఎస్ 1, డ్వామా 2, ఈడి ఎస్‌ఇ కార్పొరేషన్ 1, జిల్లా ఉపాధి కల్పన అధికారి 1, సైనిక్ వెల్ఫేర్ 1, పిఓ ఎస్‌ఎస్‌ఏ 1, ఎస్‌ఈ మైనర్ ఇరిగేషన్ 1, ఎస్‌ఈ పిఆర్ 29, డిపిఓ 4, డిసిహెచ్‌ఎస్ 1, ఏపిఎస్ ఆర్‌టిసి 4, ఎండి రెస్కో 4, ఏడి అగ్రికల్చర్ 1, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ హాస్టల్స్ 1, డిస్ట్రిక్ట్ స్కిల్ డెవలప్మెంట్1, పోలీస్ శాఖకు8 వినతులు అందాయన్నారు. రెవెన్యూ సంబంధిత ఫిర్యాదులను

మిగతా 2లో

## మనమందరం ప్రజాసేవకులం
# ప్రజల కోసం పని చేద్దాం

తిరుపతి రూరల్ మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

మంచిగా పని చేసే వారిని మంచిగానే చూస్తాను
ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే సహించను

ప్రస్తుతం ఉన్నది ప్రజల ప్రభుత్వమని గుర్తుంచుకోండి... ఎమ్మెల్యే పులివర్తి నాని



5లో

# శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో స్థాన చలనం కొరకు డబ్బులు వసూళ్లు

పాత ఈఓ దగ్గరికి ఫైల్... తిప్పి పంపిన ఈఓ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సుమారు 50మంది ఉద్యోగులను డ్యూటీలు మార్పులు చేర్పులకు కొంతమంది అధికార పార్టీ నాయకులు దేవస్థానం ఉద్యోగులు డబ్బులు దండుకుని ఫైల్ సిద్ధం చేసి గత ఈఓ నాగేశ్వరరావు వద్దకు పంపడం జరిగింది. నాగేశ్వరరావు తిరస్కరించి ఫైల్ వెనక్కి పంపినట్టు సమాచారం తెలిసింది. శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో గత వైసిపి ఐదు సంవత్సరాలు పాలనలో దేవస్థానంలో కొంతమంది ఉద్యోగులు, రాజకీయ నాయకులు దళారుల అవతారమెత్తి అక్రమ వసూళ్లకు పాల్పడి పెద్దమొత్తంలో శివయ్య ఆదాయానికి గండి కొట్టడం జరిగింది. దేవస్థానం ఉద్యోగులు అధికార పార్టీ నాయకులతో కుమ్మక్కై దళారులతో చేతులు కలిపి రాహుకేతు పూజలు, స్వామి, అమ్మవార్ల గర్భాలయాలు, శనేశ్వరస్వామి, గురుదక్షిణమూర్తి, వెంకటేశ్వరస్వామి ప్రసాదాలు, అన్నదానం, గోశాల, వివిధ అభిషేకాలు, త్రినేత్ర, జ్ఞానాంబిక సత్రాలు, సబ్ టెంపుల్స్ తదితర ప్రాంతాలలో చిన్న పెద్ద ఉద్యోగులకు కాసుల వర్షం కురిపిస్తాయి. దేవస్థానం పరిపాలన భవనంలో వివిధ సెక్షన్‌లలో ఈ పాయింట్లలో డ్యూటీలలో స్థానాలలో మార్పులు చేర్పులకు లక్షల రూపాయల దండుకుని గతంలో శివయ్య ఆదాయానికి గండి కొట్టి పాపాల మూట కట్టుకున్నారు. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక కొంతమంది తెలుగుదేశం పార్టీ దళారులు దేవస్థానం ఉద్యోగులు చేతులు కలిపి సుమారు 50మందిని చేర్పులు మార్పులు చేయాలని మూడు రోజుల క్రితం ఉద్యోగ విరమణ చేసిన ఈవో దగ్గరికి ఫైల్ పంపి ఒత్తిడి చేయడం జరిగింది ఉద్యోగ విరమణ పొందిన ఈఓ ఫైల్ క్షుణ్ణంగా పరిశీలించి ఈ దళారుల వలన శివయ్య ఆదాయం తగ్గిందని తెలుసుకొని ఫైలు తిప్పి పంపడం జరిగింది. శ్రీకాళహస్తి శాసనసభ్యులు స్పందించి ఉద్యోగ ధర్మం మరిచి శివయ్య ఆదాయానికి గండి కొడుతున్న ఉద్యోగులపై, రాజకీయ నాయకులపై చర్యలు తీసుకుని శివయ్య ఆదాయాన్ని గణనీయంగా పెంచాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.



## పేదల ఆరాధ్య దైవం రంగ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బడుగు బలహీన వర్గాల ఆరాధ్య దైవం వంగవీటి రాధా అని, తన సాయం కోరి వచ్చే ప్రజలకు అండగా నిలుస్తూ వారికోసం తన ప్రాణాల సైతం లెక్కచేయ కుండా పోరాడిన గొప్ప వ్యక్తి రంగా అని చెర్లోపల్లి ఉపసర్పంచ్ కూరగాయల చంద్రశేఖర్ అన్నారు. వంగవీటి రంగా 77వ జయంతి వేడుకలు గురు వారం చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. వంగవీటి రంగా చిత్ర పటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఉప సర్పంచ్ చంద్ర శేఖర్ మాట్లాడుతూ వంగవీటి రంగా పేదలకు అండగా నిలిచి, నిస్వార్థంగా సేవలందించిన ప్రజా నాయకుడన్నారు. పేద, బడుగు బలహీన వర్గాల కోసం తనువు చాలించిన మహో న్నత వ్యక్తి రంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల ప్రసాద్, మాజీ ఎంటిసి రుద్రయ్య, ఆర్కాట్ కృష్ణప్రసాద్ రామకృష్ణ, శంకర్ దొరస్వామి నరేష్, శివ రాజశేఖర్ రవి వెంకటపతి, రుషి నిర్వహించారు.



## హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని ప్రిమిసెస్ 2 హాస్టల్స్ వసతి గృహంలో విద్యార్థినీలు గురువారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. విద్యార్థినిలు మాట్లాడుతూ హాస్టల్లో పలు రకాల సమస్యలతో దాదాపుగా రెండు సంవత్సరాలుగా ఇబ్బందికరమైన వాతా వరణ పరిస్థితులు ఏర్పడ్డాయని వాపోయారు. హాస్టల్ లో కనీస వసతులు కూడా సరిగా లేవని, శానిటేషన్, క్లీనింగ్ సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారని, హాస్టల్ వార్డెన్సు కనీసం వారానికి ఒకసారి కాదు కదా మూడు నెలలకు ఒకసారి కూడా హాస్టల్లో పర్యవేక్షించడానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ పనిచేస్తున్న సిబ్బంది వసతులు నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా గమనించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే హాస్టల్ సమస్యల పరిష్కరించేంతవరకు ధర్నా నిర్వహించు కోవాలని సాయంత్రం 8 గంటల నుంచి రాత్రి 11:45 వరకు కూడా ధర్నా నిర్వహిస్తూనే ఉన్నారు. ఉన్నతాధికారుల నుంచి ఎటువంటి స్పందన లేకపోవడంతో వర్షం పడుతున్న మహిళ విద్యార్థినిలు ధర్నా నిర్వహిస్తున్నారు. వీరికి మద్దతుగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పిడిఎస్‌యు, ఎన్ఎస్‌యుఐ, ఏబీవీపీ, అఖిల విద్యార్థి సంఘాల నాయకులు తమ మద్దతును తెలిపారు. ఎస్ వి యు ఇన్చార్జి రిజిస్ట్రర్ బి.చంద్రయ్య విద్యార్థుల సమస్యలు రెండు రోజుల్లో పరిష్కరిస్తామని చెప్పడంతో విద్యార్థులు ధర్నా విరమించారు.



## ఐటిఐ క్యాంపస్ రిక్రూట్మెంట్‌లో 136 మంది ఎంపిక

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని తుమిసి ప్రభుత్వ ఐటిఐ లో గురువారం నిర్వహించిన క్యాంపస్ రిక్రూమెంట్లో 136 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ నగేష్ తెలిపారు.ఈ రిక్రూట్మెంట్ నందు ప్రముఖ కంపెనీలైన ఏ బి జి ఇందాల్కో కుప్పం, అమర్ రాజా ఈఎస్ఎం లిమిటెడ్ బంగారు పాల్యం, స్క్రైబర్ డైనమిక్ డైరీస్ కుప్పం, ఏంపెనుల్ హెచ్ఎస్ఐఓ బెంగళూరు, షాహి ఎక్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కుప్పం, సన్ రైట్ మెన్ పవర్ నరసాపుర,కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ క్యాంపస్ డ్రైవ్ నందు 166 మంది శిక్షణ విద్యార్థులు ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు.ఇందులో 136 శిక్షణ విద్యార్థులు ఎంపికైనారు.ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## గంగమ్మ హుండీ ఆదాయం రూ.2లక్షలు

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** మండలంలోని గంగమ్మ గుడి గ్రామంలో వెలిసిన శ్రీ ఆరి మాని గంగమ్మ హుండీ లెక్కింపు ద్వారా రెండు లక్షల ఇరవై నాలుగు వేల ఎనిమిది వందల ఎనిమిది రూపాయలు వచ్చినట్లు ఈఓ తిమ్మారెడ్డి తెలిపారు. ఈ క్రమంలో ఈఓ మాట్లాడుతూ మార్చి 21 తేదీ నుండి జూలై 4 వరకు అమ్మవారికి ఆదాయం వచ్చినట్లు ఆయన అన్నారు.

## మహిళా డిగ్రీ కాలేజీకి రూ.5కోట్లు మంజూరు : ప్రిన్సిపల్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం మహిళా డిగ్రీ కళాశాలకు ప్రధానమంత్రి ఉషా పథకం అమలుకు ఎంపికయింది. ఈ పథకం క్రింద కళాశాల అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారు. అదనపు తరగతి గదులు, ఆధునిక లేబరేటరీలు, డిజిటల్ క్లాస్ రూమ్‌లు వంటి ఆధునిక సదుపాయాలు కల్పన చేసున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ తెలిపారు. శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి ఉషా పథకం కింద ఎంపికైంది. రాష్ట్రవ్యాప్తంగా 18 కళాశాలలో ఎంపిక చేయగా వాటిలో తిరుపతి జిల్లా నుంచి శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలకు చోటు లభించింది. ప్రధాన మంత్రి ఉష పథకం కింద కళాశాలలో మౌలిక సదుపాయాల కల్పన, ఆధునిక విద్య బోధన చేయడానికి అవసరమైన పరికరాలు సమకూర్చుకునేందుకు ఐదు కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ నిధులతో కళాశాలలో 8 గదుల నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ప్రస్తుతం ఉన్న పాత భవనాన్ని మరమ్మతులు చేయనున్నారు. విద్యార్థులకు అవసరమైనకంప్యూటర్ ల్యాబ్స్, నైపుణ్యా అభివృద్ధికి అవసరమైన పరికరాలను సమకూర్చుకొనున్నారు. కళాశాల ప్రిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ ప్రతిష్టాత్మకమైన ఉషా పథకం కింద కళాశాల ఎంపికైందని, ఐదు కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు చేసినట్లు తెలిపారు.



# ఆదర్శ ప్రాయుడు అల్లూరి

(మొదటిపేజీ తరువాయి)

చూపిన ధైర్య సాహసాలు యువతరానికి స్ఫూర్తినిస్తాయని తెలిపారు. అల్లూరి పోరాట స్ఫూర్తితో టాస్క్ ఫోర్సు పోలీసులు పని చేయాలని, అడవుల్లోకి చొరబడుతున్న ఎర్ర చందనం స్మగ్లర్లను నిరోధించాలని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చెంచు బాబు, ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐలు శ్రీనివాస్, సురేష్ కుమార్, ఎస్ఐ రఫీ, ఎఫ్ఆర్ఓలు మురళీకృష్ణ, ప్రేమ, ఆర్ఎస్ఐ లు, కానిస్టేబుళ్లు పాల్గొని అల్లూరికి నివాళు లర్పించారు.



నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం అల్లూరి చిత్రపటానికి

### అల్లూరి జీవితం అందరికి ఆదర్శప్రాయం....

అల్లూరి సీతారామ రాజు జీవితం అందరికి ఆదర్శ ప్రాయమని నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. అల్లూరి జయంతి సందర్భంగా పూలమాలతో అలంకరించి, అధికారులు, కార్పొరేటర్లు కొబ్బరి కాయలు కొట్టి నివాళు లు అర్పించారు. కమిషనర్ మాట్లాడుతూ మన్యం ప్రజల స్వాతంత్ర్య కోసం బ్రిటీష్ వారిపై పోరాడిన అల్లూరి స్ఫూర్తిని అందరూ గుర్తుంచుకున్నారని, స్వాతంత్ర్య కోసం పోరాడిన మహానుభావులను స్మరించుకోవా ల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్లు ఆర్.సి.మునికృష్ణ, కోటూరి ఆంజినేయులు, వరికుంట్ల నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, రెవెన్యూ ఆఫీసర్లు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు, అధికారులు పాల్గొన్నారు.






## సచివాలయానికి బాబు, పవన్ ఫోటోలు



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నగర పరిధిలోని సచివాలయా నికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చిత్రపటాలను ఏర్పాటు చేశారు. ఈ మేరకు గురు వారం 27, 32 డివిజన్లో జనసేన, టిడిపి నాయకులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆ వార్డ్ టిడిపి, జనసేన అధ్యక్షులు, కార్యకర్తలు ప్రతాప్, ఆది, దేవరాజ్, దినేష్, మునిరాజ, గోపి, చంద్రశేఖర్, బాలు, రమేష్, మురళి, కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న పథకాలు ఎలా అందుతున్నాయో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

## కుప్పం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 600 వినతులు

(మొదటిపేజీ తరువాయి)

తహశీల్దార్లు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిష్కరించాలని అన్నారు. ప్రజలకు అందించే వివిధ సామాజిక పెన్షన్‌లకు అర్హులైన లబ్ధిదారుల కు పెన్షన్ మంజూరుకు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. వినతులు సమర్పించిన లబ్ధిదారులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో కుప్పం టిడిపి ఇన్చార్జ్ పిఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, డిఎల్‌డిఓ రవి కుమార్, సిపిఓ సాంబశివ రెడ్డి, కుప్పం ఆర్‌డిఓ శ్రీనివాసులు, కుప్పం నియోజకవర్గ పరిధిలోని నియోజకవర్గ, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా పాశం సునీల్ విజయోత్సవ ర్యాలీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు బ్యారేజ్ వద్ద నుండి గూడూరు నియోజవర్గ తెలుగు దేశం పార్టీ శాసనసభ్యులు పాశం సునీల్ కుమార్ విజయోత్సవ ర్యాలీ మండల టిడిపి కమిటీ నాయకత్వంలో విజయవంతంగా నిర్వహించారు. గురువారం వాకాడు అశోక పిల్లర్ సెంటర్ సమీపంలో క్రేన్ ద్వారా పాశం సునీల్ కుమార్ మెడలో భారీ పూల మాలను వేశారు. అశోక పిల్లర్ సెంటర్ నుండి సుమారు వెయ్యి బైకులు తో యూత్ ర్యాలీగా నిర్వహించారు.సునీల్ కుమార్ విజయోత్సవ ర్యాలీలో రోడ్డుకు ఇరువైపులా సుమారు ఒక కిలోమీటర్ వరకు భారీ స్థాయిలో నాయకులు.కార్యకర్తలు అభిమాను లు ప్రజలు పాల్గొన్నారు. దారిపోదావునా పలుచోట్ల యువత డీజే, కార్యక్రమాలు తో



బాణాసంచాలతో మారుమోగాయి, పలువురు నాయకులు సునీల్ కుమార్ కు శాలువా కప్పి బొకేలు అందజేశారు, సునీల్ కుమార్ ర్యాలీలో తానంకి నానాజీ, దువ్వూరు మధు సూదన్ రెడ్డి, పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, చెన్నారెడ్డి సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి , నందగోపాల్ రెడ్డి, మల్లికార్జున రెడ్డి ద్వారకనాథ్ రెడ్డి, హరీష్ నాయుడు, చరణ్ రెడ్డి, దువ్వూరు జనార్ధన్ రెడ్డి, చిల్లకూరు దశరథి రామిరెడ్డి, కిషోర్ కుమార్ నాయుడు, కృష్ణమూర్తి, బత్తిన ప్రమీల, నెల్లూరు సుధాకర్ రెడ్డి, అన్నమేటి చంద్రయ్య, రామచంద్రయ్య, రౌతు శివ కుమార్, కుంచం దయాకర్, వల్లి ప్రసాద్, అరుణ్ కుమార్, వసంత్, కార్తీక్, తీపలపూడి రమణయ్య, కవిత, ఏం బేటి పోలయ్య, చిరంజీవమ్మ, సునీతమ్మ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఆరణికి సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును శ్రీనివాస వ్యాన్ యూనియన్ ప్రతినిధులు సత్కరించారు. గురువారం ఎమ్మెల్యే నివాసంలో టిడిపి నేతలు ఊక విజయ్ కుమార్, బిజి కృష్ణ యాదవ్‌ల ఆధ్వర్యంలో వ్యాన్ యూనియన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎస్‌వి యూనియన్ నాయకులు అబ్దుల్ హయాద్, మునికృష్ణయ్య, దుర్గా రెడ్డి, బాలాజీ, నూరుద్దిన్ పాల్గొన్నారు.



## కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయండి

### మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** మున్సిపల్ కౌన్సిల్ సమావేశం మూడు నెలలుగా జరగకపోవడంతో అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని మున్సిపల్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుదీర్, పలువురు వైసీపీకి కౌన్సిలర్లు కలెక్టర్ సుమిత్ కుమార్‌ను కోరారు. కుప్పంలో గురువారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో మున్సిపల్ చైర్మన్ సుధీర్ కలెక్టర్‌ను కలిశారు. ప్రతినెల మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహణ

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం ఆర్టీసీ డిపో పరిధిలో డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపో మేనేజర్ పెంచులయ్య గురువారం ఒక ప్రకటనలో తెలియచేశారు. శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కుప్పం ఆర్టీసీ డిపో మేనేజర్‌తో డయల్ యువర్ డిఎం కార్యక్రమం ఉంటుందని, నియోజకవర్గ పరిధిలోని ఆర్టీసీ బస్సుల సమస్యలను, సలహాలను నేరుగా తెలియజేయవచ్చు. 9959225681 నెంబరుకు డయల్ చేయాలని ఆయన స్పష్టం చేశారు.

## జనసేనలో భారీ చేరికలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గనికి చెందిన పలువురు జనసేన పార్టీలో చేరారు. ఈ మేరకు గురువారం జనసేన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆయన నివాసం వద్ద మాచిపల్లి జనార్ధన్, హరీష్, భద్రప్ప, గట్టు రాజన్న, మురళీలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పార్టీ కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. జనసేన మదనపల్లి నాయకులు ఆంజనేయ కుమార్ నేతృత్వంలో వీరంతా జనసేన పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారిని అభినందించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం సైనికుడిలా పని చేయాలని కోరారు.



## శివయ్య నిత్యాన్నదానం తనిఖీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఉచిత అన్నదానంలో శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ, సతీమణి బొజ్జల రిషితా రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వారు మాట్లాడుతూ భక్తులకు నాణ్యమైన భోజనం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సీఎం ఆదేశాలతో కదిలిన దేవాదాయ శాఖ అధికారులు

**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం నియోజకవర్గంలోని 10 ఆలయాలు అభివృద్ధికి ప్రాణాలికలు తయారు చేస్తున్నట్లు దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ ప్రసన్నలక్ష్మి గురువారం స్పష్టం చేశారు. గత నెలలో సీఎం చంద్రబాబు కుప్పంలో ఆలాయల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కుప్పం ప్రసన్న తిరుపతి గంగమ్మ, మల్లప్పకొండ, గుడివంక, రామకుప్పం సుబ్రమణ్యస్వామి ఆలయాలతో పాటు మరో 5 ఆలయాలను అభివృద్ధి చేయనున్నారు.

## నూతన చట్టాలపై అవగాహన

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** నూతన చట్టాలపై సిసిటిఎన్ఎస్ ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. ఈనెల 1 నుంచి భారత నూతన క్రిమినల్ చట్టాలు బిఎంఎస్, బిఎంఎస్ఎస్, బిఎస్ఏ చట్టాలను అమలులోకి తీసుకొచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఈ మేరకు గురువారం కమాండ్ కంట్రోల్ రూమ్ కాన్ఫరెన్స్‌హాల్ నుంచి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశమై నూతన చట్టాలను ఉపయోగించి ఎఫ్ఐఆర్ నమోదు చార్జిషీటు దాఖలు చేయడం వంటి అంశాలపై జిల్లా ఎస్పీ విష్ణువర్ధన్ రాజు అవగాహన కల్పించారు. నూతన చట్టాల వల్ల ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఎస్పీ అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరు కొత్త చట్టాల మేరకే కేసులను నమోదు చేయాలని, ఈ ఫైలింగ్ చేయాలని ఆదేశించారు. బాధితుడు, ఫిర్యాదు దారుడు, నిందితుడు, సాక్షులు మొబైల్ నెంబర్ పూర్తి చిరునామా ఈమెయిల్ అడ్రస్‌లను తప్పనిసరిగా సంబంధిత కేసు రికార్డులలో నమోదు చేయా లన్నారు. ఫలితంగా భవిష్యత్తులో వారిని సులభంగా సంప్రదించేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకట్రావు పరిపాలన, ఎస్పి డిఎస్పి వెంకటాద్రి, జిల్లాలోని సిసిటిఎన్ఎస్ పోలీస్ కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



## ఘనంగా వంగవీటి మోహన రంగా జయంతి

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** వంగవీటి మోహన రంగా జయంతి వేడుకలను పెనుమూరులో ఘనంగా నిర్వహించారు. వంగవీటి మోహన రంగా జయంతి కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. పెనుమూరు కాపు సంఘ నాయకులు వంగవీటి మోహన్ రంగ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా రంగాను హత్య చేయడం జరిగిందన్నారు. పార్టీలకు అతీతంగా రంగా సేవలు అందించడం జరిగిందన్నారు. పేదల అభ్యున్నతి కోసం ప్రజా పోరాటాలు చేసిన వంగవీటి రంగాను ఆదర్శంగా తీసుకుని నేటియువత పనిచేయాలని అన్నారు. వంగవీటి మోహన రంగా అనే వ్యక్తి ఒక కులానికో, ఒక ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని అన్నారు. పేదలకు అండగా నిలిచేతత్వమే ఆయనకు ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుమూరులోని కాపు సంఘ నాయకులు మోరిస్ ఢిల్లీ బాబు, మురళి, గంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## బ్రాహ్మణపల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని బ్రాహ్మణపల్లిలో జిల్లా పశుసంవర్ధక శాఖ వారిచే గురువారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. బ్రాహ్మణపల్లి సర్పంచ్ శిరీష చాణిక్య ప్రతాప్ పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో 275 పశువులకు నట్టల నివారణ, పిడుదల మందులను పిచికారి, గర్భకోస వ్యాధులు కలిగిన పశువులకు అధునాతన అల్ట్రా సౌండ్ పరీక్షలు ద్వారా నిర్ధారణ చేసి చికిత్స అందించారు. రూ.20 వేలు విలువగల మందులు, మినరల్ మిక్సర్‌ను రైతులకు ఉచితంగా అందజేశారు. ఉచిత శిక్షణ శిబిరానికి 15 మంది రాష్ట్ర స్థాయి పశు వైద్యులు శిబిరంలో నిర్ధారణ పరీక్షలు జరిపి పశువులకు చికిత్సను అందించారు. కార్యక్రమంలో తిరుపతి పశుగణాభివృద్ధి ఉపసంచాలకులు డాక్టర్ బాలసుబ్రమణ్యం, వెదురుకుప్పం ప్రాంతీయ పశు సహాయ సంచాలకులు డాక్టర్ రూప సుందరి, పచ్చికాపలం పశువైద్యాధికారి డాక్టర్ రాజేష్, టెక్నికల్ వైద్యులు డాక్టర్ సుమన్, డాక్టర్ పవన్, డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ హేమ కుమార్, పశు వైద్య సహాయకులు బుద్ధరాజు మధు, జరీనా, పాడి రైతులు పాల్గొన్నారు.



## అక్రమ లేఅవుట్ల వద్ద హెచ్చరిక బోర్డులు

**శాంతిపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని రాళ్ళబూదుగూరు పంచాయితీ లో పలుచోట్ల కొందరు నిబంధనలు పాటించకుండా వ్యవసాయ భూమి, బంజర భూమిని కొందరు రియల్ ఎస్టేట్ దారులు నివాసయోగ స్థలములగా మార్చుటకు గ్రామ పంచాయతీ నుండి గాని, టౌన్ కంట్రీ ప్లానింగ్, పట్టణాభివృద్ధి సంస్థ వారి సాంకేతిక అనుమతి పొందకుండా ముందస్తు పనులు చేసినందుకు గాను గురువారం అక్రమ లేఔట్లుగా గుర్తించి హెచ్చరిక బోర్డులను పెట్టారు. ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేదని ఇలాంటి ప్రదేశాలలో అమ్మిన కొన్నా చట్టరీత్యా నేరమని ఇలాంటి వాటికి పంచాయతీ నుండి గృహనిర్మాణాల కోసం ఇలాంటి అనుమతులు మంజూరు చేయబడదని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ మురుగేష్, పంచాయతీ కార్యదర్శి సి.వనిత, గ్రామ రెవెన్యూ అధికారి రామిరెడ్డి పాల్గొన్నారు.



## కలెక్టర్‌కు ఎమ్మెల్యే సన్మానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** జిల్లా నూతన కలెక్టర్గా బాధితులు స్వీకరించిన డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్‌ను ఎమ్మెల్యే పులివర్తి నాని ఘనంగా సన్మానించారు. ఈ మేరకు గురువారం జిల్లా కలెక్టర్ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగిచేయాన్ని అందించి సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, టిడిపి నేతలు ఉన్నారు.



## అక్రమ ఇసుక ట్రాక్టర్లు సీజ్

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని వేపగుంట క్రాస్ వద్ద అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పుత్తూరు సబ్ స్టేషన్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఉరుకుందమ్మ, సబ్ ఇన్స్పెక్టర్ ఏవి రమణ రాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ ఆదేశాల మేరకు పుత్తూరు సబ్ సిబ్బందితో కలిసి ఎన్ఫోర్స్మెంట్ నేరములపై దాడులు జరపక రెండు ట్రాక్టర్ల ఇసుకను అక్రమంగా తరలించడంతో సిజ్ చేసామన్నారు. ఇద్దరు డ్రైవర్లను, రెండు ట్రాక్టర్లను పుత్తూరు పోలీస్ స్టేషన్ నందు అప్పగించామన్నారు. అనంతరం పుత్తూరు పోలీస్ స్టేషన్ లో ఎఫ్ఐఆర్ నమోదు చేశామన్నారు.



## శ్రీవారి సేవలో తిరుపతి నూతన కలెక్టర్



**తిరుమల, మేజర్‌న్యూస్:** కలియుగ ప్రత్యక్షదైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని నూతన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయం లోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల నూతన తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి ఫలాలను ప్రజలకు సమతుల్యతతో అందిస్తామన్నారు. ప్రజా ప్రతినిధులుతో సమన్వయం చేసుకోని ప్రజలకు సేవలందిస్తామని తెలియజేసారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన ఆర్టీసీ అధికారులు...

**తిరుపతి రవాణా, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వెంకటేశ్వర్ సలి జమల ఐఏఎస్ అధికారిని గురువారం ఏపీఎస్ఆర్టీసీ అధికారులు చెంగల్ రెడ్డి, భాస్కర్, పుష్పగుచ్చం అందజేసి శాలవాతో సత్కరించడం జరిగింది. ఏపీఎస్ఆర్టీసీ వారికి సహకారాలు అందించాలని ఈ సందర్భంగా కోరడమైనది.



## వచ్చే జయంతి నాటికి వంగవీటి రంగా విగ్రహ ఆవిష్కరణ

### : ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి కల్చరల్, మేజర్‌న్యూస్:** తిరుపతిలో 35వ వార్డులో వంగవీటి మోహన రంగా 77వ జయంతి వేడుకలు నగరంలో ఘనంగా జరిగాయి. రాధా రంగా మిత్రమండలి, బలిజసేన ఆధ్వర్యంలో వంగవీటి మోహన రంగా జయంతి ఉత్సవం జరిగింది. గురువారం ఉదయం నగరంలోని అనంతవీధి సర్కిల్‌లో రంగా చిత్రపటానికి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. వంగవీటి మోహన రంగా పేదల కోసం జీవితాన్ని దారబోశారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ అన్నారు. కాపుల ఔన్నత్యాన్ని పెంచిన నాయకుడు వంగవీటి మోహన రంగా అని ఆయన చెప్పారు. కాపులే కాకుండా బడుగు, బలహీన వర్గాలతోపాటు దళితల పక్షాన నిలిచి ప్రజల మన్ననలు పొందిన గొప్ప నాయకుడు వంగవీటి రంగా అని ఆయన చెప్పారు. పేదల ఇళ్ళ కోసం నిరాహార దీక్షకు దిగిన వంగవీటి మోహన్ రంగా 47ఏళ్ళ వయస్సులో హత్యకు గురికావడం బాధాకరమని ఆయన అన్నారు. కాపు జాతి ఆత్మగౌరవ ప్రతీకగా నిలిచిన వంగవీటి మోహన రంగా విగ్రహం వచ్చే జన్మదినం నాటికి తిరుపతిలో ఆవిష్కరించనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బలిజసేన అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఊక విజయ్ కుమార్, నైనార్ శ్రీనివాస్, చుక్కలదాము, యాదవకృష్ణ, ఆముదాల తులసి, నీలాద్రి, కెఎంకె లోకేష్, బెల్లంకొండ సురేష్, పూసా మాధవ రావు, సుబ్బు యాదవ్, వినోద్ రాయల్, బిజేపి నాయకులు పొనగంటి భాస్కర్, వరప్రసాద్, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు బుజ్జీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి ఆలయంలో 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 9న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. జూలై 16వ తేదీన ఆణివార ఆస్థానం సందర్భం గా ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. సాధారణంగా సంవత్సరంలో నాలుగుసార్లు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనాన్ని నిర్వహించడం ఆనవాయితీ. ఉగాది, ఆణివార ఆస్థానం, బ్రహ్మోత్సవం, వైకుంఠ ఏకాదశి పర్వదినాల ముందు మంగళ వారం ఆలయ శుద్ధి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఇందులో భాగంగా ఉదయం 6 గంటలకు ప్రారంభమయ్యే తిరుమంజనం కార్యక్రమం సుమారు 5 గంటలపాటు కొనసాగనుంది. తిరుమంజనం కార్యక్రమం అనంతరం స్వామివారి మూలవిరాట్టుకు ఆలయ అర్చకులు ఆగమో క్తంగా పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి భక్తు లను స్వామివారి దర్శనానికి అనుమతిస్తారు. తిరుమంజనం కారణంగా మంగళవారం నిర్వహించే అష్టదళపాద పద్మారాధన సేవను టీటీడీ రద్దు చేసింది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొంటారు.

## అందరి సమన్వయంతో జిల్లాను అభివృద్ధి చేస్తా

### : కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



తిరుపతిబ్యూరో మేజర్‌న్యూస్ : తిరుపతి జిల్లా కలెక్టర్‌గా డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కలెక్టరేట్ లో తన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన తిరుపతి జిల్లాలో గతంలో కలెక్టర్లు అనేక సమస్యలను పరిష్కరించి ఉంటారని, జిల్లా ఏడు నియోజకవర్గాలతో పారిశ్రామిక గ్రామీణ పట్టణ వాతావరణం కలిగి ఉన్నాయిని, జిల్లాలో సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ జిల్లాను అందరి సహకారం సమన్వయంతో ప్రగతి పథంలో నడిపిస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు సంతృప్త స్థాయిలో అందేలా సమర్థవంతంగా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రత్యక్ష దైవమైన శ్రీవారి సన్నిధిలో జిల్లా కలెక్టర్‌గా పనిచేయడం అదృశ్యంగా భావిస్తున్నానన్నారు. ఇందులో ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అమలు చేసి, పరిశ్రమలు నెలకొల్పడానికి, పరిశ్రమల అభివృద్ధికి ఎక్కువగా అవకాశాలు ఉన్న జిల్లాగా పారిశ్రామిక అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, ఏదైనా సమస్యలు ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. జిల్లాలో ఒకటో తారీకుననే 98 శాతం పైగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు వారి ముంగిటకు సచివాలయ సిబ్బంది ప్రణాళికా బద్ధంగా పనిచేసి అందచేశారని తెలిపారు. ఖరీఫ్ సీజన్ నేపథ్యంలో జిల్లాలో వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యాయని, జిల్లాలో డెంగ్యూ జ్వరాల నివారణ చర్యలపై దృష్టి పెడతామన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి అన్ని విధాలా చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులు జిల్లా, రెవెన్యూ డివిజన్, మండల స్థాయిలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు వారి సమస్యల పరిష్కారానికి వినియోగించుకోవాలని తెలిపారు. జిల్లాలోని అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుని జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ధ్యాన చంద్ర, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్, డిఆర్ఓ పెంచల కిషోర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, ఆర్డీఓ లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వేద పండితులు కలెక్టర్ ను ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు.

## వంగవీటి ఆశయ సాధనకు కృషి చేస్తాం

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



**చిత్తూరుఅర్బన్ మేజర్‌న్యూస్:** వంగవీటి రంగా ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం సాధిస్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పేర్కొన్నారు. గురువారం చిత్తూరులో వంగవీటి మోహన రంగా 77వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గాంధీ సర్కిల్‌లో రంగా జయంతి వేడుకలను, పేదలకు అన్నదానాన్ని బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ మాట్లాడుతూ చిత్తూరు నగరంలో వంగవీటి మోహన రంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. నగరంలో బలిజ భవన్ ను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. వంగవీటి రాధా తెలుగుదేశంకి మద్దతు పలకడం శుభ పరిణామం అని చెప్పారు. రాజకీయంగా అన్ని వర్గాలు కలిసి ఉండాలని తెలిపారు. మాజీ మేయర్ కటారి హేమలత మాట్లాడుతూ వంగవీటి రంగా కాపు కులానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. బలిజ సంఘం అధ్యక్షుడు ఓఎం రామదాసు మాట్లాడుతూ రంగా ఆశయాల అనుగుణంగా బలిజ కులం అభివృద్ధి చెందడానికి కృషి చేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, బలిజ సంఘం నేతలు బద్రి నారాయణ, ఆరణి తులసీరామ్, విశ్వనాథ్, రెడ్డప్ప, వరదరాజులు, చలపతి, రామకృష్ణ, రాధాకృష్ణ, నరసింహులు, ఆరణి బాలాజీ, రామమూర్తి, నానబాల లోకేష్, కటారి కిషోర్, గోపి, ఏకే రవి, కోలా కిరణ్, యశ్వంత్, ఆనంద్, పెద్ద సంఖ్యలో బలిజ సంఘం నేతలు పాల్గొన్నారు. అనంతరం పేదలకు బలిజ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

## శ్రీవారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు

**తిరుమల, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి., ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ బాబు, తెలంగాణ ఎమ్మెల్సీ రఘోత్తం రెడ్డిలు స్వామి వారి సేవ లో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయం లోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి తీర్థప్రసాదాలును అందజేశారు.

**శ్రీవారిని దర్శించుకున్న తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు:** శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు కేఎస్ శ్రీనివాసరాజు దర్శించుకున్నారు. గురువారం ఉదయం విఐపి విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల తెలంగాణ ప్రభుత్వ సలహాదారులు కేఎస్ శ్రీనివాసరాజు మాట్లాడుతూ అందరు ఆశించిన విధంగా టిటిడి ఈవోగా అవకాశం రాకపోవడం నాకు భాగ్యం లేకపోవడమే కారణంగా బావిస్తున్నట్లు తెలిపారు. శ్రీవారి భక్తుల పట్ల ప్రేమానురాగాలతో సేవలందించాలని కోరారు. నేను కొందరు వాడిగా కొంత మంది కల్పిస్తూన్న అపోహలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూన్నానని అన్నారు.



## రాహుల్ గాంధీ దిష్టిబొమ దగ్ధం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** స్థానిక పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద గురువారం హిందూ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. పార్లమెంటు నందు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ హిందువుల పట్ల హిందువుల దేవుళ్ళ పట్ల తీవ్రమైన విమర్శలు గుప్పించడంతో ఆగ్రహించి ఆయన దిష్టిబొమ్మను రోడ్డుపై దగ్ధం చేశారు. ఈ సంద ర్భంగా మిలటరీ సిద్దయ్య, తాతయ్య మాట్లాడుతూ రాహుల్ గాంధీ ఒక పనికిమాలిన వ్యక్తి అని హిందూత్వం గురించి ఏం తెలుసు హిందూ దేవుళ్లను విమర్శిస్తే తాటతీస్తామన్నారు. భారత దేశం హిందుత్వ దేశం అందులో ఉంటూ హిందువులనే అవమానిస్తారా? ఇటలీ సంస్కృతిని ప్రవేశపెట్టాలంటే ఊరుకోమంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. అనంతరం రాహుల్ గాంధీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ జనార్ధన్, చెంచు రెడ్డి, జగదీష్, శివకుమార్,తదితరులు పాల్గొన్నారు.





# మనమందరం ప్రజాసేవకులం... ప్రజల కోసం పని చేద్దాం...

**- ఎమ్మెల్యే పులివర్తి నాని**
**- తిరుపతి రూరల్ మండల స్థాయి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం**



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** అధికారులు నాయకులు అందరం ప్రజాసేవకులమని, ప్రజల కోసం అందరూ కలిసి కట్టుగా పని చేద్దామని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. చంద్రగిరి నియోజకవర్గం,తిరుపతి రూరల్ మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో గురువారం సమావేశమై అందరినీ పేరుపేరునా పరిచయం చేసుకున్నారు. అధికారులు ఎమ్మెల్యే పులివర్తి నానికి అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రవర్తించిన తీరును అధికారులు అందరూ మార్చుకోవాలని అన్నారు. కార్యాలయానికి వచ్చే ప్రజలకు తగిన గౌరవం ఇవ్వాలని వారిని ఇబ్బంది పెట్టకుండా వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కారానికి పూనుకోవాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం పట్ల అశ్రద్ధ చూపిన, మండల ప్రజలను ఇబ్బంది పెట్టిన సహించబోమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఎవరి వలన అయినా సమస్య వస్తే తన దృష్టికి తీసుకొని రావచ్చన్నారు. ఉపాధి హామీ పనులలో పెద్ద సంఖ్యలో అవినీతి జరిగినట్లు ఫిర్యాదులు అందుతున్నాయని అన్ని విషయాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవడానికి అధికారులు అందరూ సహకరించాలన్నారు. నిత్యం ప్రజలలో ఉంటూ వారికి ప్రభుత్వం పైన నమ్మకం కలిగించాలన్నారు. మండల అభివృద్ధికి అందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తిరుపతి కలెక్టర్‌కు శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థప్రసాదాలు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనర్ ఎం రమేష్ బాబు తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు దుస్సాలువతో సన్మానించి. శ్రీజ్ఞాన ప్రసునాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వరుని తీర్థప్రసాదాలు అందజేసే శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆర్ఐ. బాలచంద్ర పాల్గొన్నారు.



## నేరాలపై ప్రజలకు అవగాహన

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ప్రజల శ్రేయస్సు కొరకు సమాజంలో జరుగుతున్న నేరాలు చైన్ స్నాచింగ్, మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, లోన్ యాప్ మోసాలపై స్థానిక ప్రజలకు పోలీసులు విస్తృతంగా అవగాహన కల్పించారు. జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు గురువారం వెస్ట్ మహిళా, ఈస్ట్ మహిళా రక్షక్ పోలీసులు తమ పరిధిలోని పలు ప్రాంతాలను సందర్శించి ప్రస్తుత సమాజంలో ఆడపిల్లలు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సవాళ్ల గురించి అవగాహన కల్పించారు. వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను ఎలా పాటించాలో తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించవలసిన ఆవశ్యకతను వివరించారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి విపులంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఈస్ట్ మహిళా రక్షక్ పోలీసులు తొండమాన్ మార్గంలో స్థానిక మహిళలతో సమావేశమై చైన్ స్నాచింగ్, మొబైల్ దొంగతనం, సైబర్ క్రైమ్, ఫేక్ లోన్ యాప్స్ మోసాల గురించి వివరించి, వాటిని ఎలా ఎదుర్కోవాలో ముందస్తు జాగ్రత్తలను వివరించారు. అలాగే ఎస్వీ యూనివర్సిటీ సంస్కృత విద్యాపీఠం లను సందర్శించి విద్యార్థుల సమావేశమై చైన్ స్నాచింగ్, సెల్ ఫోన్ దొంగతనం, లోన్ యాప్ మోసాల గురించి అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించవలసిన ఆవశ్యకతను వివరించారు. వాహనం నడిపే సమయంలో మొబైల్ ఫోన్ల వినియోగం వల్ల కలిగే అనర్థాల గురించి విపులంగా తెలియజేశారు.



## అల్లూరి విగ్రహం తిరుపతిలో ప్రతిష్ఠించాలి

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని తిరుపతి నగరంలో ప్రతిష్టించాలని కోరుతూ తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, నరసింహాచారి, కార్పొరేటర్లు ఆర్.సి.మునికృష్ణ, కోటూరి ఆంజినేయులు, అనిల్ కుమార్, వరికుంట్ల నారాయణ కమిషనర్ అదితిసింగ్ కి విజ్ఞాపన పత్రం అందించారు. అల్లూరి సీతారామ రాజు జయంతి సందర్భంగా గురువారం తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్‌ని కలిసి మాట్లాడుతూ తిరుపతి నగరంలో అల్లూరి సీతారామరాజు విగ్రహం ఇంత వరకు ప్రతిష్టించకపోవడం విచారకరమని, ఇప్పటికైన అల్లూరి విగ్రహం ఏర్పాటు చేయాలని కోరారు. కార్పొరేటర్ల విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకొని, చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.





## అల్లూరి జీవితం అందరికీ ఆదర్శ ప్రాయం

**: కమిషనర్ అదితిసింగ్**

**తిరుపతి కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జీవితం అందరికి ఆదర్శ ప్రాయమని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ అదితిసింగ్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో గురు వారం అల్లూరి చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, అధికారులు, కార్పొరేటర్లు కొబ్బరి కాయలు కొట్టి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ అదితిసింగ్ మాట్లాడుతూ మన్యం ప్రజల స్వాతంత్ర్య కోసం బ్రిటీష్ వారిపై పోరాడిన అల్లూరి స్ఫూర్తిని అందరూ గుర్తుంచుకున్నారని, స్వాతంత్ర్య కోసం పోరాడిన మహానుభావులను స్మరించుకోవాల్సిన అవసరం వుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఆర్.సి. మునికృష్ణ, కోటూరి ఆంజినేయులు, వరికుంట్ల నారాయణ, అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, రెవెన్యూ ఆఫీసర్లు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, మేనేజర్ చిట్టిబాబు తదితర అధికారులు పాల్గొన్నారు

## కలెక్టర్ వెంకటేశ్వర్‌ను కలిసిన మున్సిపల్ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి

**నాయుడుపేట, మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా నూతన కలెక్టర్‌గా భాద్యతలు స్వీకరించిన కలెక్టర్, డాక్టర్. ఎస్. వెంకటేశ్వర్‌ను గురువారం నాయుడుపేట మునిసిపల్ కమిషనర్ ఎం.జనార్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ కు మున్సిపల్ కమిషనర్ ఎం జనార్ధన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మైనార్టీ సమస్యలు పరిష్కరించండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలోని మైనార్టీ సమస్యలను పరిష్కరించాలని తెలుగు యువత పార్లమెంట్ అధికార ప్రతినిధి షేక్ ఖాజా మొహిద్దిన్ కోరారు. గురువారం ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబును సచివాలయంలో మర్యాదపూర్వ కలిసి మైనార్టీ సమస్యలను తెలియజేశారు. అలాగే తిరుపతిలోని ఈద్గా సమస్యలను, మంత్రి లోకేష్ కు వివరించారు. వీటిపై మంత్రి స్పందించి త్వరలోనే తిరుపతి విచ్చేసి మైనార్టీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.



## ఉద్యోగి ఇంటిలో లూటీ

**తిరుపతి బ్యూరో మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఉద్యోగి ఇంటిలో పట్టపగలే లూటీ చేసిన సంఘటన గురువారం తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. తిరుచానూరు సిఐ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... బాధితులు మునీంద్ర కుటుంబ సభ్యులు ఉద్యోగరీత్యా ఉదయం ఇంటి నుంచి వెళ్లారు. విధులకు వెళ్ళిన కుటుంబం సాయంత్రం ఇంటికి వచ్చేలోపు తలుపులు బద్దలు కొట్టే విషయాన్ని గుర్తించి దోపిడీ జరిగిందని గుర్తించి బాధితుడు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న తిరుచానూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం ద్వారా ఫింగర్ ప్రింట్ సేకరించారు. గురువారం మధ్యాహ్నం ఇంట్లో దొంగలు ఇంటిని లూటీ చేసి 22 సవర్లు బంగారం, 350 గ్రాములు వెండి, 2,50,000 నగదు దోచుకెళ్లినట్లు బాధితుడు పోలీసులకు వివరించారు. బాధితులు ఫిర్యాదు మేరకు తిరుచానూరు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ప్రాంగణ ఎంపికల్లో గెట్ విద్యార్థులు హవా

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** చిగురువాడ గెట్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో గెట్ విద్యార్థులు హవా చాటారు. గురువారం సత్య ఇన్ఫోటెక్ వారి ఆధ్వర్యంలో [24]7.ai కంపెని ప్రాంగణ ఎంపికలు జరిగింది. ఈ ఇంటర్వ్యూలో 48 విద్యార్థులు ఎంపికయ్యారని కరస్పాండెంట్ తమ్మినేని వెంకటేశ్వర్లు తెలిపారు, ఎంపిక విద్యార్థులను అయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రణీత్, రమేష్, రాజశేఖర్, సత్య ఇన్ఫోటెక్ సీఈవో గిరీష్ పాల్గొన్నారు. ఇకపై గెట్ కళాశాలలో ఇలాంటి నియమకాలు అధికంగా జరుగుతాయని చెప్పారు. ఎంపిక అయినా విద్యార్థులకు అభినందనలు తెలిపి, ప్రతి విద్యార్థి ఇలాంటి అవకాశాలు వినియోగించుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.

## నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ నిర్మాణం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా స్కూల్ భవనం నిర్మాణం చేపడుతున్నారని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రచార కార్యదర్శి దొడ్ల కరుణాకర్ రెడ్డి ఆరోపించారు. ఈ మేరకు గురువారం చెరువును అక్రమంగా ఆక్రమించి స్కూల్ నిర్మాణం చేపడుతున్న భవనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరువు కట్టను తొలగించి చెరువు లోపల స్కూల్, నూతన సచివాలయము భవనము చట్ట విరుద్ధంగా అడ్డగోలుగా నిర్మిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో వర్షాలతో భవనాలు పూర్తిగా నీటి మునిగి ముంపుకు గురి అయ్యే ప్రమాదం ఉందన్నారు. దీనివల్ల ఇబ్బంది కలుగుతుందని, కావున అధికారులు దీనిపై విచారణ జరిపించి ప్రజాధనాన్ని దుర్యోగం చేసిన అధికారులపై సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చెంగల్ రామానాయుడు, మనీ, వార్డ్ మెంబర్ రాజా రాయల్ పాల్గొన్నారు.



## సీతారామరాజుకు నివాళులర్పించిన పుత్తూరు క్షత్రియులు

**పుత్తూరు, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి గురువారం పుత్తూరు క్షత్రీయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి గజ మాల వేసి కేక్ కట్చేసినివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవి రాజు, కోనేటి రవిరాజు, ముద్దనూరు సురేష్‌రాజు, రామచంద్రరాజు, శివకుమా(్రరాజు ,హరిరాజు , దొరస్వామిరాజు, రామ్మోహన్ వర్మ , రమేష్‌రాజు, లక్ష్మణ్ రాజు, బాబు నాయుడు, మురళిరాజు, గుణశేఖర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# మాస్టర్ ప్లాన్ రోడ్డుపై అసత్య ఆరోపణలు

## - వైసిపి నేత వాసు యాదవ్



**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** మాస్టర్ ప్లాన్ రోడ్లపై పచ్చ పత్రికలు విషం జిమ్ముతూ అసత్య ప్రచారం చేయడం విడ్డూరమని వైసీపీ నేత టౌన్ బ్యాంకు వైస్ చైర్మన్ వాసు యాదవ్ అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్లో ఏర్పాలన చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నగరంలో ట్రాఫిక్ కష్టాలను తీర్చాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి చొరవతో డెప్యూటీ మేయర్ భూమన అభినయరెడ్డి మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మాణం చేపట్టి ప్రజల మన్ననలు పొందడమేకాక రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు పొందడం జరిగిందన్నారు. అయితే గత రెండు రోజులుగా కులశేఖర్ రోడ్డు కుంగిపోయిందని, నాసికరంగా రోడ్లు వేశారని పచ్చ పత్రికలు పని గట్టుకొని రాయడం సరికాదన్నారు. అండ్ గ్రౌండ్ విద్యుత్ లైన్ల కోసం ఎస్పీడీసీఎల్ వారు రోడ్డును పరిధికి మించి తవ్వడంతో ఈ సమస్య వచ్చిందన్నారు. దీనిపై ఈఈ దామోదరం కూడా వివరణ ఇచ్చారని తెలియజేశారు. వాస్తవాన్ని విస్మరించి మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మాణం చేపట్టిన భూమన అభినయరెడ్డిపై నిందారోపణలు చేయడం దారుణమన్నారు. తిరుపతిలో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు మంచి నాణ్యతతో రోడ్లు వేయడం జరిగిందన్నారు. ఈ విషయం తిరుపతి ప్రజల తెలుసునన్నారు. జనావాసాలు లేపని చోట రోడ్లు వేశారని చెప్పగడం దుర్మార్గమన్నారు. ప్రజలకు రవాణాకు తీవ్ర కష్టతరంగా నున్న కొర్లగుంట రోడ్డును ఎలాంటి సమస్యల తలెత్తకుండా పరిష్కరించి విశాలమైన రోడ్డు వేయడం జరిగిందన్నారు. 20 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మిస్తే 16 రోడ్లు జనావాసల మధ్య నిర్మించడం, మిలిగిన రోడ్లు ట్రాఫిక్ సమస్య పరిష్కారం దిశగా చేపట్టినవేనన్నారు. కొత్తగా వేసిన తారు రోడ్పై టిప్పర్ నడపడంతో రోడ్డు డామేజ్ అయిందని, దీనిపై అప్పుడు అభినయరెడ్డి వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారని, ఎప్పుడో జరిగిన ఈ సంఘటన ఇప్పుడు పత్రికలో ప్రజల్ని మభ్య పెట్టడం సరికాదన్నారు. తిరుపతి నగరంలో ఇంకా 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించాల్సి ఉందని, దీనిపై దృష్టి సారించి రోడ్లు వేస్తే మంచిదన్నారు. వాస్తవాలను మభ్య పెట్టి అసత్య ప్రచారం మానుకోవాలని కోరారు.

## వివేకానందుని ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** వివేకానందుని ఆశయ సాధనలో యువత భాగస్వాములు కావాలని వివేకానంద రాక్ మెమోరియల్ కన్యాకుమారి కేంద్రం జనరల్ సెక్రటరీ భానుదాస్ దాకరస్ అన్నారు. వివేకానంద రాక్ మెమోరియల్ కేంద్రం, జాతీయ సంస్కృతి విశ్వవిద్యాలయం, ఎన్.ఎస్.ఎస్.సెల్, యూనిట్ 2 సంయుక్త ఆధ్వర్యంలో విశ్వగురు భారత నిర్మాణంలో అధ్యాపకుల పాత్ర అనే అంశంపై విశ్వవిద్యాలయంలో ప్రముఖ రమారంజన్ ముఖర్జీ సభాభవనం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భానుదాస్ దాకరస్ విచ్చేసి అధ్యాపకుల ద్వారానే భారత దేశ నిర్మాణం జరుగుతుందని, తరగతులు గదుల్లోనే దేశ నిర్మాణం జరుగుతుంది అనే అంశంపై మాట్లాడారు. స్వామి వివేకానంద ఆశయం యువత దేశ భవిష్యత్తు కొరకు పాటుపడడం, యువతలో దేశభక్తిని పెంపొందించడం, దేశ నిర్మాణంలో వారి యువత పాత్రను ఆయన వివరించారు. యువకులు అందరూ కూడా సమయాన్ని వ్యర్థం చేసుకోకుండా దేశ నిర్మాణం కొరకు, స్వామి వివేకానంద చూపించి మార్గాన్ని అనుసరించి సామాజిక బాధ్యత కలిగి ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. చెరుకూరి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ వివేకానంద కేంద్రం ద్వారా ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. సభాధ్యక్షులు విశ్వవిద్యాలయం డీన్ అకాడమిక్ అఫైర్స్ ప్రొఫెసర్ రజనీకాంత శుక్లా మాట్లాడుతూ, స్వామి వివేకానంద సాహిత్యం ద్వారా విద్యార్థులందరూ వారు చేయవలసిన కర్తవ్యాన్ని బాధ్యతను తెలుసుకుంటారని గుర్తు చేశారు. అలాగే ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రేణు దీక్షిత్ మాట్లాడుతూ స్వామి వివేకానంద చూపిన మార్గాన్ని అనుసరించి విద్యార్థులు ముందుకు వెళ్లాలని, వారి జీవితంలో వారు చేయవలసిన లక్ష్యాలను, బాధ్యతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఎన్.ఎస్.ఎస్ సెల్ కోఆర్డినేటర్ డా.ఎ.చందులాల్, డా. కనపాల కుమార్, స్వామి వివేకానంద కేంద్రం నగర ప్రముఖులు మోహన్ రెడ్డి బాబు రాజేంద్ర ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.




# క్రమశిక్షణ కేసులను పరిష్కరించేదెవరు.?

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ విధుల్లో శాఖపరమైన విచారణ కేసులను ఎప్పటికీ పరిష్కరిస్తారో తెలియని పరిస్థితి ఏర్పడిందని విశ్రాంత తాహశీల్దార్ జయచంద్ర ప్రశ్నించారు. గురువారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదవి విరమణ పొందిన ఉద్యోగులు క్రమశిక్షణ కేసులను ఎదుర్కొంటూ తమకు అందాల్సిన పదవీ విరమణ నగదును, ఇతర బెనిఫిట్లను పొందలేకపోతున్నామని, క్రమశిక్షణ కేసులను ఎప్పటికీ పరిష్కరిస్తారు అంతు పట్టని పరిస్థితి ఏర్పడిందన్నారు. ఓవైపు వృద్ధాప్యం, మరోవైపు కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు చిన్న భిన్నంగా ఉన్నాయని, ఉద్యోగ సంఘాలను ఆశ్రయించినా, విశ్రాంత ఉద్యోగ సంఘాలకు వివరించిన వారు కూడా తమ సమస్య పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిత్తూరు జిల్లాకు సంబంధించిన రెవెన్యూ విభాగంలో అత్యధిక క్రమశిక్షణ కేసులు నమోదయాయన్నారు. ఇలాంటి క్రమశిక్షణ కేసులను ఎదుర్కొంటున్న ఉద్యోగులకు వారి కేసుల వివరాలను డేటాబేస్ లలో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారన్నారు. క్రమశిక్షణ కేసుల్లో వివరాలను సంబంధిత అధికారులు ఏ మేరకు నమోదు చేశారు అర్థం కావడం లేదని, సమాచార హక్కు చట్టం ద్వారా అడిగినా కూడా వ్యక్తిగత వివరాలను ఇవ్వమని చెప్పడం ఆవేదన కలిగిస్తుందన్నారు. వయసు మీద పడి, అనారోగ్య పాలవుతున్నా కూడా క్రమశిక్షణ కేసులను పరిష్కరించడంలో సంబంధిత అధికారులు చూపుతున్న ఉదాసీనత ఆందోళన కలిగిస్తోందన్నారు. ఒకవేళ తను చాలిస్తే మా కుటుంబాన్ని పరిస్థితి ఏంటని ప్రశ్నించారు.



ఈ సమావేశంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

## విద్యా సంస్థల బంద్ విజయవంతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా నీట్, నెట్‌ను రద్దు చేయాలని విద్యార్థి సంఘాల ఐక్య కార్యచరణ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలో పిడిఎస్‌యూ, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ విజయవంతమైంది. ప్రైవేట్ విద్యాసంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించాయి. శ్రీకాళహస్తి ఉన్నత పాఠశాల, హై స్కూల్ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలతో పాటు పలు ప్రభుత్వ విద్యా సంస్థలలో విద్యార్థి సంఘ నాయకులు బంద్ చేశాయి. పిడిఎస్‌యూ, రాష్ట్ర కోశాధికారి కార్యదర్శి షేక్ జాకీర్, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి చందు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్, నెట్‌లను రద్దు చేయాలని నీట్ పరీక్షా ఫలితాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని జాతీయస్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా విశ్వవిద్యాలయాల్లో భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వ పాఠశాల విలీనాన్ని ఆపాలని జీవో నెంబర్ 84 85 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు శ్రీకాళహస్తి జూనియర్ కళాశాల నుండి గవర్నమెంట్ హాస్పిటల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు, రిజవాన్, షకీల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** మన్యం వీరుడు అల్లూరి సీతారా మరాజు జయంతి వేడుకలను శ్రీకాళహస్తి సరస్వతీ స్వతిబాయి ప్రభుత్వ పురపాలక ఉన్నత పాఠశాలలో శ్రీకాళహస్తి ఎంఈఓ భువనేశ్వరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, విద్యార్థులు ఉపాధ్యాయులు ఆయన చిత్రపురానికి పలమాలలు వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఎంఈఓ భువనేశ్వరి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఒక పోరాట యోధుడు, మంచి ఆయుర్వేద వైద్యుడుని మంచి రచయితని, అల్లూరి సీతారామ రాజు పోరాటం, సేవలను కొనియాడారు. ఏడు సంవత్సరాల వయసు నుంచే అల్లూరి సీతారామరాజు తండ్రి ఆయనకు దేశభక్తిని తెలియజేశారని ఆనాటి నుంచి బ్రిటిష్ వారిని ఎదిరించిన పోరాట వీరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు అని గిరిజనుల హక్కుల కోసం వీర మరణం చెందిన మహావీరుడు అటువంటి మహానీయులు త్యాగాలు గుర్తు చేసుకుని మంచి భావిభారత పౌరులుగా ఎదగాలని సూచించినారు, అల్లూరి పోరాట పటిమ, దేశభక్తి నేటి యువతకు ఆదర్శం కావాలన్నారు.

## ప్రియ మృతదేహానికి ఎమ్మెల్యే థామస్ నివాళి



ప్రియమృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** పాత గుంట గ్రామానికి చెందిన ఆనంద రెడ్డి కుమార్తె ప్రియ ఆకస్మికంగా బుధవారం మృతి చెందింది. సమాచారాన్ని తెలుసుకున్న గంగాధర నెల్లూరు శాసనసభ్యులు డాక్టర్ వీఎం థామస్ పాతగుంట గ్రామానికి చేరుకుని ప్రియమృత దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ప్రియా కుటుంబీకులను ఓదార్చి ధైర్యం చేకూర్చారు. ఎమ్మెల్యే థామస్ వెంట టిడిపి మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మోహన్ మురళి, గంగాధర నెల్లూరు టిఎన్టియుసి అధ్యక్షుడు గాలి బాబు నాయుడు, టిడిపి నాయకులు వరప్రసాద్, జనసేన నాయకులు యతీశ్వర్ రెడ్డి, చంద్రబాబు రెడ్డి, నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే గురజాలకు సన్మానం



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్:** గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు యుగంధర్ చిత్తూరు ఎమ్మెల్యే గుజరాల జగన్మోహన్ తన గృహంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాలసముద్రం మండల మాజీ ఎంపీపీ ఇందిరమ్మ, జిల్లా సంయుక్త కార్యదర్శి మెదవాడ రాఘవ నియోజకవర్గ యువజన కార్యదర్శి అన్నామలై, తదితరులు పాల్గొన్నారు.

## అడల్ట్ బిసీజీ వాక్సినేషన్ కార్యక్రమం



**పలమనేరు, మేజర్‌న్యూస్:** గంగవరం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ ను జాయింట్ డైరెక్టర్(టీబి) రమేష్ బాబు జిల్లా టిబి నియంత్రణ అధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బం దికి తగిన సలహాలు సూచనలు అందించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థాయిలో ఇప్పటిదాకా 50 శాతానికి పైగా వ్యాక్సిన్ వేసినట్లు గుర్తు చేశారు. అలాగే బాధ్యతతో చేసి 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులుతో పాటు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన్‌రంగా జయంతి

### - వైసీపీ నేత అంజూరు తారక శ్రీనివాసులు



వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకల్లో శ్రీకాళహస్తి బలిజ సంఘం నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం వంగవీటి మోహన రంగా సర్కుల్ వద్ద శ్రీ కృష్ణదేవరాయల బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వంగవీటి మోహన్ రంగా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పాల్గొన్నారు. వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా మోహన్ రంగా సర్కిల్ వద్ద వంగవీటి మోహన్ రంగా విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాము అదేవిధంగా మనకి భౌతికంగా దూరమైనప్పటికీ ఆశయాలు అన్నిటికి మనం కట్టుబడి ఉన్నాం రాయలసీమలో ఎక్కడలేని విధంగా శ్రీకాళహస్తిలోనే వంగవీటి మోహన్ రంగా విగ్రహం ఏర్పాటు చేయడం జరిగింది తెలియజేశారు. పార్టీలకు సంబంధం లేకుండా ఇక్కడ అందరూ కూడా హాజరైనారు పార్టీలకు సంబంధం కాదు కులానికి సంబంధించింది కాదు తెలియజేశారు వంగవీటి మోహన్ రంగా ఆశయాలకు మేము అందరం కూడా కట్టుబడి ఉంటామని అన్నారు. అదేవిధంగా వంగవీటి మోహన్ రంగా జయంతి సందర్భంగా మా మిత్రుడు గరికపాటి చంద్ర అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాపు నాయకులు ఉప్పు కిష్టయ్య, గాజు సత్యనారాయణ, పూల కృష్ణమూర్తి, స్వర్ణ మూర్తి, అంజూరు వెంకటేష్ బాబు, సూరవారి రమేష్, పూడి రవి, దివి నారాయణ,పగడాల రాజు, కంట ఉదయ్ కుమార్, ఉత్తరాది శ్రవణ్ కుమార్, శ్రీవారి సురేష్, గరికపాటి చంద్ర,కొట్టి నరేష్, లీల కుమార్, మొగరాల గణేష్, పత్తి మనీ, రవి,మందల బాలాజీ, బుల్లెట్ జై శ్యామ్, అంజూరు కృష్ణ, అంజూరు రాజా,వల్లం గోపి, రూపేష్,తీగల భాను, గోపాల్, వెంకట్రామయ్య,చింతామణి యానాది, ముత్యాల కృష్ణ,సురేష్ మేస్త్రి, గంగాధరం, మునికృష్ణ, కృష్ణయ్య, షణ్ముగం, ధనంజయులు, ఉప్పు రాజేష్, బుగ్గ హరి, మున్నా, బాలు, సూర్య, పట్టణ ప్రముఖులు కొల్లూరు హరినాథ్ నాయుడు, మైనంపాటి మస్తా,అస్లాం, ఖాదర్ భాషా, సుధీర్, సాయి, రాజా, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు

**పలమనేరు, మేజర్ న్యూస్:** స్థానిక బిజెపి కార్యాలయంలో గురువారం ఉదయం బిజెపి పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్ర గురించి తెలియజేశారు. నేటి తరం యువత ఆయన చూపిన మార్గాలలో పయనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, కాంతమ్మ, రమాదేవి, వెంకటరమణ, వెంకటాద్రి, సుబ్రహ్మణ్యం, బసవలింగప్ప, చిన్న రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

**అల్లూరి సీతారామ రాజుకు ఘన నివాళి**

**గంగవరం, మేజర్ న్యూస్:** మాన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు127వ జయంతి సందర్భంగా తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కళామందిరంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పి. తులసినాదం నాయుడు మాట్లాడుతూ... నేటి యువత అల్లూరిని స్ఫూర్తిగా తీసుకొని దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థకార్యదర్శి పుష్ప, భారతి, కుమారి, యశస్విని, సుశీలమ్మ తదితరులు పాల్గొన్నారు.





## అల్లూరికి ఘన నివాళి



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** పట్టణంలోని మండల విద్య వనరుల కేంద్రంలో అల్లూరి సీతరామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఇవో కాంచన, ఎండివో రాజశేఖర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులలో దేశభక్తి నింపి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. నేటి యువత, విద్యార్థులు అల్లూరిని ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలను కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సమరతా సేవా ఫౌండేషన్ కన్వీనర్ వెంకటేశ్వర్లు, కృష్ణంరాజు, మురళి, శివకుమార్, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డయేరియా వ్యాప్తిని అరికట్టండి

**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలో డయేరియా చాప కింద నీరులా విజృంభిస్తూ ఇద్దరు ప్రాణాలను బలిగొందని చెన్నూరు సిపిఎం నాయకులు ఆర్ శ్రీనివాసులు ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల చెన్నూరు గురుకుల పాఠశాల నందు సుమారు 18 మంది విద్యార్థులు డయేరియా కారణంగా హాస్పిటల్లో జాయిన్ అవ్వడం జరిగిందన్నారు. ఈ విషయం తెలుసుకొని జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు హాస్టల్లో పర్యవేక్షించి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించారన్నారు. అలాగే చెన్నూరు గ్రామం నందు 29న సినిమా హాల్ వీధి, మొదటి హరిజనవాడలో డయేరియా వ్యాధి బారిన పడి ఇద్దరు ప్రాణాలను కోల్పోయారు అన్నారు. మరి కొంత మంది గూడూరు ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు అన్నారు.పురపాలక కమిషనర్‌కి తెలియాచేసిన ఇప్పటి వరకు ఫలితం శూన్యం అన్నారు. ఇప్పటికైనా పురపాలక కమిషనర్ స్పందించి డయేరియా వ్యాప్తి చెందినా ప్రదేశాల్లోపరిశీలించి తమ శాఖ ద్వారా చేయవలసిన పనులను వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చెన్నూరు శాఖ కార్యదర్శి గుర్రం రమణయ్య, గంటా వెంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## పధాన కూడలిలో సీసీ కెమెరాల ఏర్పాటు

**వాకాడు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రధాన కూడలి వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వాకాడు సబ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్ తెలిపారు. గురువారం అశోకపిల్లర్ సెంటర్ ఎస్సై స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాకాడులోని బీసీ కాలనీ, స్వర్ణముఖి నది సమీపాన కూడలిలో బాలకృష్ణారెడ్డి విగ్రహం వద్ద, అశోక పిల్లర్ సెంటర్‌లో నాలుగు కెమెరాలు చొప్పున ఏర్పాటు చేశామన్నారు. ఈ సీసీ కెమెరాలు ద్వారా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అందుబాటులో వుంటూ వీక్షిస్తామన్నారు, ప్రధాన కూడలి సర్కిల్ లో గుర్తుతెలియని వ్యక్తులు తిరిగిన, మందుబాబులు మందు తాగుతున్నప్పుడు సీసీ కెమెరాల ద్వారా చూడడం జరుగుతుందని అలాంటి వారిపై తగు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. వాకాడు లో నిఘ తప్పనిసరి అని ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలని ఎస్సై ప్రజలను విజ్ఞప్తి చేశారు.



# ఘనంగా అల్లూరు సీతారామరాజు జయంతి

## ఏపీ సీఎం, సహచర ఎంపీలతో కలిసి మన్యం వీరుడికి ఘన నివాళులర్పించిన చిత్తూరు ఎంపీ

**చిత్తూరు అర్బన్. మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఢిల్లీలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో సహచర పార్లమెంటు సభ్యులతో కలిసి, చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద రావు పాల్గొని, అల్లూరి చిత్రపటానికి పుష్పాలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు దేశభక్తిని ఈ సందర్భంగా ప్రసాద్ రావు కొనియాడారు. ఆధునిక సమాజానికి అల్లూరి సీతారామ రాజు స్ఫూర్తిగా నిలుస్తారని తెలిపారు. తమ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడుతో కలిసి మన్యం వీరుడికి ఘన నివాళులర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అల్లూరి బాటలో నడిచి సమాజసేవకు అంకితం అవుతామని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.



# సుధీర్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్సీ మేరిగ పరామర్శ



**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు మండలం, ఏరూరు గ్రామానికి చెందిన సతుకుమాటి సుధీర్ రెడ్డి కుమారుడైన అఖిల్ రెడ్డి ఇటీవల హఠత్మరణంతో శోకసంద్రంలో ఉన్న సుధీర్ రెడ్డి కుటుంబాన్ని గురువారం ఎమ్మెల్సీ మేరిగ మురలీధర్ పరామర్శించి,ఉత్తరక్రియలకు హాజరయ్యారు. అఖిల్ రెడ్డి బీబీసీ పూర్తి చేసి త్వరలో విదేశాలకు వెళ్ళవలసి ఉండగా హఠాత్తుగా చనిపోవడంతో ఆ కుటుంబానికి తీరని లోటు ఏర్పడింది.

# వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో జూలై 10 నుండి 12 వరకు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలను పురస్కరించుకుని గురువారం వేడుకగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం 6.30 నుండి 11.30 వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం చేపట్టారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువు లను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. మధ్యాహ్నం 12.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతించారు. సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా మూడు రోజులపాటు ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. జూలై 10న పెద్దశేష వాహ నం, జూలై 11న హనుమంత వాహనం, జూలై 12న గరుడ వాహనంపై స్వామి వారు రాత్రి 7 నుండి 8 గంటల వరకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించను న్నారు. ఆలయ స్పెషల్ గ్రేడ్ డెప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ వెంకటస్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# బహిరంగ ధూమపానం చేస్తే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు

**చిత్తూరు క్రైం, మేజర్‌న్యూస్:** బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ మణికంఠ చందోలు తెలిపారు. గురువారం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా పోలీసులు బహిరంగ ప్రదేశంలో ధూమపానం చేసే వారిపై విద్యా సంస్థలకి 100 మీటర్ల పరిధిలో పొగాకు ఉత్పత్తులు అమ్మే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, సిగరెట్లు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం కోట్పని ప్రభావవంతంగా అమలు చేయడానికై, జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం ఏంటిటిసిపి రాష్ట్ర ప్రజా ఆరోగ్య శాఖ సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ వారి సహకారంతో జిల్లాలోని పోలీసు అధికారులకి చిత్తూరులోని జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు కాన్ఫరెన్స్‌హాల్లో సమగ్ర శిక్షణ నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పొగాకుకు వ్యతిరేకంగా పోరాడటంలో వారి నిబద్ధతకు నిదర్శనంగా పోలీసు అధికారులందరూ పొగాకుకు వ్యతిరేకంగా పోరాడుతామని ప్రమాణం చేశారు. పొగాకు సంబంధిత వ్యాధుల కారణంగా మన రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సుమారు 48 వేల మరణాలు సంభవిస్తున్నాయని కోప్టా చట్టంలోని సెక్షన్ 6 (బి) ప్రకారం విద్యాసంస్థలకి 100 యార్డులు 300 ఫీట్ల పరిధిలో పొగాకు విక్రయించడం నిషేధం అని తెలిపారు. పెద్ద వయస్కుల వారు పొగాకు వ్యసనపు విషపు కోరల్లో చిక్కుకున్నప్పటికీని, పిల్లల్ని పొగాకు వ్యసనపరులు కాకుండా రక్షించడం వాళ్ళని పొగాకు ఉత్పత్తులకు అలవాటు కాకుండా నిరోధించడం మన కర్తవ్యం అని తెలిపారు.

ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఏపి పోలీసుల నిబద్ధతను అభినందిస్తూ, డాక్టర్ విజయానంద్ రెడ్డి, క్యాన్సర్ స్పెషలిస్ట్ అండ్ డైరెక్టర్, అపోలో క్యాన్సర్ హాస్పిటల్, హైదరాబాద్ వాయిస్ ఆఫ్ టోబాకో విక్టిమ్స్ పాట్రన్ మాట్లాడుతూ, 90 శాతం నోటి , ఊపిరితిత్తుల క్యాన్సర్లు నేరుగా పొగాకు ఉత్పత్తుల వాడకం వల్లనే కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పొగాకు వాడకాన్ని అరికట్టడంలో రాష్ట్రంలోని వైద్యులందరూ చేస్తున్న సమిష్టి కృషి కంటే పోలీసులు అమలు చేసే నివారణ చర్యలు ఎక్కువమంది ప్రాణాలను రక్షించగలవని ఆయన వ్యాఖ్యానించారు. ఆంధ్రప్రదేశ్



రాష్ట్రంలో 20 శాతం పెద్దలు 15 సంవత్సరముల పైబడిన వాళ్ళు ఏదో ఒక రూపంలో పొగాకు ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ఆశ్చర్యకరంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సగటున రోజుకి 250 కంటే ఎక్కువ మంది పిల్లలు పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని ప్రారంభిస్తున్నారు కాగా భారతదేశంలో సగటున రోజుకి 5,500 మంది పిల్లలు ప్రతిరోజు పొగాకు వాడకాన్ని ప్రారంభిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది వాటికి బానిసలుగా మారుతున్నారని తెలిపారు. అంతే కాకుండా జువైనల్ జస్టిస్ చట్టంలోని సెక్షన్ 77 ప్రకారం ఎవరైనా మత్తు కలిగించే పదార్థాలు లేదా మద్యం లేదా పొగాకు ఉత్పత్తులు లేదా సైకోట్రోపిక్ పదార్థాన్ని కలిగిన ఉత్పత్తులని తగిన అర్హత కలిగిన వైద్యుల ఆదేశానుసారం తప్ప ఇంకా ఏ ఇతర సందర్భాల్లోనైనా పిల్లలకు ఇచ్చిన లేదా ఇవ్వడానికి కారణమైనా వారికి ఏడేళ్ల వరకు కఠిన కారాగార శిక్ష విధించబడుతుంది లక్ష రూపాయల వరకు జరిమానా కూడా విధించబడుతుంది. ఈ ప్రయత్నాలకు అనుగుణంగా ఎస్పీ చిత్తూరు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో "నో స్మోకింగ్" బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కాట్పా చట్టంలోని సెక్షన్ 4 ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎస్.ఆరిఫుల్లా, డిటిసిసి ఎస్పీ శ్రావణ్ కుమార్, సంబంధ్ హెల్త్ ఫౌండేషన్ మేనేజర్ ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.ప్రభావతి దేవి, జిల్లాలోని ఇన్స్పెక్టర్‌లు, ఎస్ఐలు పాల్గొన్నారు.

# ఎర్రచందనం స్వాధీనం

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** శేషచలం అటవీ ప్రాంతంలో ఆ శాఖ నిఘ విభాగం అధికారులు వాహనం సహా 125 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. నిఘా విభాగం డివిజనల్ ఫారెస్ట్ అధికారి శివకుమార్ కు అందిన రహస్య సమాచారంతో గొల్లపల్లి సమీపంలోని మామిడి తోపు వద్ద బుధవారం సాయంత్రం వాహనతనిఖీలు చేపట్టారు. అటుగా వచ్చిన మహీంద్రా జైలో వాహనం అధికారులను చూసి వాహనం ఆపకుండా వెళ్లి పోయారన్నారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది ఆ వాహనాన్ని వెంబడించడంతో కొంత దూరం స్మగ్లర్లు ఆ వాహనాన్ని తీసుకెళ్లి విడిచిపెట్టి పారిపోయారన్నారు. ఆవాహనాన్ని పరిశీలించగా అందులో 947 కేజీల 125ఎర్రచందనం దొంగలను గుర్తించారు. ఈ దాడులలో అటవీశాఖ నిఘా విభాగం ఎఫ్బిఓ ప్రసాద్ కుమార్, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది మునస్వామి, వినీల్ కుమార్, సాయికిరణ్, షణ్ముగం పాల్గొన్నారు. ఈ ఎర్రచందనం దుంగల చేదన పై కేసు నమోదు చేసే దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## జేడీ జగన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** విద్యు దాఘాతానికి గురై తిరుపతి వెంకట రమణ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వున్న టీడీపీ జిల్లా కార్యదర్శి జేడీ జగన్‌ను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరా మర్శించారు. గంగజాతర సందర్భంగా వర్షం పడటంతో తేమకు అమ్మవారి ఆల యంలో షాక్ తగిలి జేడీ జగన్ సల్ప అస్వస్తతకు గురికావడంతో ఆయనను హుటాహుటిన ఆసుపత్రికి తరలించి వైద్యం చేయించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి చేరుకుని వైద్యులను పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

## రాజమ్మకు నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని తిప్పినా యుడు పల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తల్లి రాణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. గురువారం శ్రీ రంగరాజు పురం మండలం వాటర్షెడ్ మాజీ చైర్మన్ గుణశేఖర్ నాయుడు తిప్పినాయుడు పల్లికి చేరుకుని రాణమ్మ కర్మక్రియలో పాల్గొన్నారు. రాణమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

## యువతకు ఎంతో స్ఫూర్తిదాయకం అల్లూరి




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** కార్వేటి నగరంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఇతర విభాగాల ఆధ్వర్యంలో అల్లూరి సీతారామ రాజు జ యంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ విద్యార్థులను ఉద్దే శించి మాట్లాడుతూ అల్లూరి సీతారామ రాజు యొక్క ధైర్య సాహసాలు దేశభక్తి నాయకత్వ లక్షణాలు నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకము. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ధనంజయ రెడ్డి అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను డిజిటల్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బాలసుబ్రహ్మ ణ్యం ఆచారి, అధ్యాపకులు డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ టి హరిబాబు, డాక్టర్ బాబు,హిస్టరీ అధ్యాపకురాలు సరిత, కార్తీక్, రాజశేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి


వెంకట ముని (ఫైల్ ఫొటో)

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంఘటన వెదురుకుప్పం మండలం గొడుగు చింత గ్రామంలో జరిగింది. ఏఎస్ఐ సుబ్రహ్మణ్యం నాయుడు వివ రాల మేరకు మండలంలోని గొడుగు చింత గ్రామానికి చెందిన వెంకట ముని తన సొంత పనులపై చవట గుంట నుండి తమ గ్రామానికి ద్విచక్ర వాహనంలో వెళుతున్న తరుణంలో బుధవారం సాయంత్రం ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడిపోయాడు. బాటసారులు గుర్తించి 108 కు సమాచారం అందించారు. గాయపడిన వెంకట మునిని వైద్య నిమిత్తం తిరుపతికి తరలించారు. చికిత్స పొందుతూ వెంకట ముని బుధవారం రాత్రి మృతి చెందాడని, జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి నట్లు ఏఎస్ఐ తెలిపారు. శివ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించినట్లు ఏ ఎస్ ఐ తెలిపారు.

## ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం



**గూడూరు, మేజర్ న్యూస్:** గూడూరు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు ఎయిడ్స్ వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. గురువారం ఉదయం దివంగత డాక్టర్ సిఆర్‌రెడ్డి ఆరో గ్య సంజీవనిలో భాగంగా పంపి ణీ చేశారు. పేద ప్రజలు డాక్టర్ దేవుళ్ళుగా పిలవబడే డాక్టర్ జనార్దన్ రెడ్డి, డా రోహిణిల సంపూర్ణ సహాయ సహకారాలతో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల జీవన ప్రమాణాలు పెంచడం కోసం బాధితులు అయిన 30 మందికి పౌష్టికాహారం పంపిణీ కార్య క్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా ఆర్ఎంఓ రవికుమార్ అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ హాస్పెటల్ స్టాప్ సాయి కార్యవర్గ సభ్యులు, రాము ఎక్సైజ్ డిపార్ట్మెంట్ దయాకర్ రిటైర్డ్ ఎస్సై ప్రభాకర్ కెఆర్ఎమ్ నక్క రామకృష్ణ కోట వెంకటేశ్వర్లు పోతిరెడ్డి పెంచలయ్య నాగరాజు సంచి ముని ప్రసాద్‌సతీష్ పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో పాలాభిషేకం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక బాలాజీ కాలనీ వద్ద వెలసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద పాలాభిషేక వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాలాభిషేకం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు రాయల చెరువు లతా బాలాజీ నాయుడు, కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రామ్ శెట్టి రాజశేఖర్, కోశాధికారి చిరంజీవి రెడ్డి, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలుపెరగని విప్లవ కెరటం అల్లూరి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** సీతారామరాజు జయంతిని మండలం లోని నాగిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురు వారం ప్రధానోపాధ్యాయులు బాబురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. సీతారామరాజుని ఉద్దేశించి ప్రధానోపాధ్యాయుడు బాబు రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలిటి సింహం మన్యం వీరుడు, తెలుగు తల్లి ముద్దుబిడ్డ, విప్లవ కెరటం, తరతరాలకు చెరగని చిరునామా అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. బ్రిటీషు వారి గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచి దేశానికి స్వాతంత్ర్య ఫలాలు అందించిన వీరుడని,అలాంటి మహానుభావుడు వీర మరణం పొంది వీరత్వంతో ప్రజల గుండెల్లో చిరస్థాయిగా బతికే ఉంటారని చెప్పారు. ఆదివాసీల హక్కుల కోసం మొ దలైన తన పోరాట పయనం తెల్ల దొరలను దేశం విడిచి పారి పోయేలా చేయించిందని అల్లూరి సీతారా మరాజు పోరా టాన్ని కొనియాడారు. స్వాతంత్ర ఉద్యమంలో దేశప్రజల కోసం ఉరికంబమెక్కినా అతను చూపిన ధైర్య సాహసాలు, నిస్వార్థత్వం, పోరాటపటిమా నేటి విద్యార్థులకు ఎంతో స్ఫూర్తి దాయకమని, విద్యార్థులందరూ తప్పకుండా అల్లూరి సీతా రామరాజు జీవిత చరిత్రను చదవాలన్నారు. అల్లూరి వారసులుగా దేశం కోసం పిల్లలందరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో భాగంగా అల్లూరి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అల్లూరి సీతారామరాజు వేషధారణలో వచ్చి అల్లూరి సీతారామరాజు నాటకీకరణలో చెప్పిన డైలాగులు ఉపాధ్యాయులను విద్యార్థులందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, మాధవన్, రాజేష్ బాబు, అంజప్ప, తదితరులు పాల్గొన్నారు.



# ఆంధ్రుల అభిమన్యుడు అల్లూరి సీతారామరాజు

### - నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ

**నాయుడు పేట మేజర్‌న్యూస్:** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ఆంధ్రుల అభిమన్యుడని, ఆయన ఆంధ్రుడు అయినందుకు మనమం దరం ఎంతో గర్వపడాలని నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, జలదంకి వెంకటకృష్ణారెడ్డిలు ఉద్ఘాటచారు. నాయుడుపేట పట్ట ణంలోని మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఉదయం శ్రీ అల్లూరి సీతారామరాజు 127వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 786 రఫీ మాట్లాడుతూ ఆ రోజుల్లో ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలు బ్రిటీష్‌వారి దురాగతాలకు, దోపిడీలకు, అన్యా యాలకు గురయ్యారన్నారు. గిరిజనుల శ్రమ, ఆస్తి దోపిడి, స్త్రీల మాన హరణం సర్వసాధారణంగా ఉండేదని తెలిపారు. ఈ కారణంగా మన్యంలో గిరిజనుల జీవితం దుర్భరంగా ఉండేదని చెప్పారు. అల్లూరి సీతారామరాజు పోరాట స్ఫూర్తిని యువత పుణికి పుచ్చుకొని ఆద ర్శంగా నిలవాలని జలదంకి వెంకటకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు నారాయణరెడ్డి, షేక్ షబ్బీర్ మొదలగు కౌన్సిలర్లు నాయుడుపేట మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## గాయపడిన బాలుడి మృతి



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిల్లకూరు దళిత కాలనీకి చెందిన నెలబాల్లి భరత్ కుమార్ అనే బాలుడు విద్యుత్ తీగల తగిలి తీవ్ర గాయాలు కావడంతో గత రెండు నెలలుగా మృత్యువుతో పోరాడుతూ చివరికి గురువారం తిరుపతి సిమ్స్ ఆసుపత్రిలో ప్రాణాలు కోల్పోయాడు. బాధితుల కథనం మేరకు గ్రామానికి చెందిన భరత్ కుమార్ మే నెల 19వ తేదీన స్నేహితు లతో కలిసి కాలనీ సమీపంలో క్రికెట్ ఆడుకుంటుండగా బాల్ క్యాచ్ పట్టే సమయంలో ప్రమాదవశాత్తు విద్యుత్ తీగల తగిలి కాళ్లు చేతులు శరీర భాగాలు కాలిపోయాయి. స్థానికులు చికి త్సలు నిమిత్తం తిరుపతికి తరలించారు. అక్కడ వైద్యులు బాలుడి ప్ర మాదస్థితిని బట్టి రెండు కాళ్ళను శాస్త్ర చికిత్సలు చేసి తొల గించారు. అయినప్పటికీ ఆరోగ్యం కుదుటపడలేదు. సుమారు రెండు నెలలగా మృత్యువుతో పోరాడి చివర కు ప్రాణాలు కోల్పోయాడు. చాలా కాలంగా విద్యుత్ తీగులు ప్రమాదకర స్థితిలో ఉండడం, ఆ శాఖ అధికారులు పట్టించుకోకపోవడం వల్లే ప్రమాదం జరిగిందని బాధితుని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాలుడు మృతితో కాలనీలో విషాదం నెలకొంది. ఈ విషయమై పోలీసులు కేసు నమోదు చేయకపోవడం గమనార్హం.

## అమరావతి నిర్మాణానికి విరాళం అందజేత



**కుప్పం, మేజర్ న్యూస్:** రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మా ణానికి గుడిపల్లి మండలం పొగురుపల్లి గ్రామానికి చెందిన రైతు శంకర్‌రెడ్డి రూ.5,116ల చెక్కును గురు వారం కుప్పం ఎంపీ డివో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌కు అందజేశారు. రాజధాని నిర్మాణానికి తన వంతుగా విరాళం అందజేశానని, రాజధాని నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు తోచిన విరాళాన్ని ప్రభుత్వానికి అందజేయాలని శంకర్‌రెడ్డి కోరారు.

## వ్యక్తి ఆత్మహత్య



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** మండలం లోని నలగాంపల్లి గ్రామ పంచాయతీ మోగి లయ్య కుమారుడు చిరంజీవి(41సం) ఇతనికి కొంతకాలంగా అనారోగంతో అప్పుడప్పుడు ఆసుపత్రికి చికిత్స పొందుతూ జీవితంపై విరక్తి పొంది. గురువారం ఉదయం 5. గంటల ప్రాంతంలోని ఉరేసుకుని సీఐ లక్ష్మయ్య తెలిపారు. శవాన్ని బంగారుపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించండి

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ఇంటి పన్ను నీటి పను చెల్లించి అభివృద్ధి సహకరించాలని కార్వేటి నగర్ మేజర్ పంచాయతీ గ్రామ సర్పంచి ధనంజయవర్మ అన్నారు. కార్వేటి నగరం పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధిపై గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశానికి గ్రామ సర్పంచ్ ధనజయవర్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను, నీటి పనులు అభివృద్ధికి అభివృద్ధికి సహకరించాలన్నారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. మండలంలో మేజర్ పంచాయతీలో జాతీయ మహాత్మ జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద ఎంత నిధులు ఖర్చు చేశారు అన్న అంశాన్ని గ్రామ సభలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మణి మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు ఫ్లెక్సీపై పేడ కొట్టిన అగంతకులు



**శాంతిపురం మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కడపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద పెంచిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఫ్లెక్సీ పై బుధవారం రాత్రి కొంతమంది అగంతకులు ఫ్లెక్సీ ను పేడతో కొట్టిన సంఘటన చోటుచేసుకుంది అదే రోజు అక్కడ పలువురు వైసిపి నాయకులు జన్మదినోత్సవ వేడుకలను జరుపున్నారు. గురువారం ఉదయం పలువురు గ్రామస్తులు టిడిపి నాయకులు దీనిని గమనించి రాళ్ళబుదుగురు పోలీసులకు మరియు పంచాయతీ కార్యదర్శి కి ఫిర్యాదు చేసినట్లు సమాచారం ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శి కూడా ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై రాళ్ళబూదుగూరు పోలీసులు ఇద్దరు అనుమానిత వైసీపీ నేతలను స్టేషన్కు పిలిపించి విచారించినట్టు తెలిసింది. కేసు యొక్క పూర్తి పూర్వపరాలు దర్యాప్తులో తేలవలసి ఉంది.

## గూడూరులో బంద్ విజయవంతం



**గూడూరు రూరల్ మేజర్న్యూస్:** నీట్ పరీక్షలు జరిగిన అవినీతిపై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పలు విద్యా సంఘాలు దేశవ్యాప్తంగా జూలై 4వ తేదీన బందుకు పిలుపునిచ్చారు. ఈ క్రమంలో గూడూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శశి కుమార్ మాట్లాడుతూ బందుకు సహకరించిన విద్యాసంస్థల యాజ మాన్యాలకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుం టున్న విద్యా విధానాల వలన విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా నీట్ పరీక్షల నిర్వహణలో అవినీతి చోటు చేసుకోవడం దారుణ మని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం తనిఖీ

బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్, మండలంలోని జడ్పీ హైస్కూల్ ను మండల విద్యాశాఖ అధికారి ముని సుబ్రహ్మణ్యం మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ చేశారు. భోజనం అనంతరం పిల్లల ఆహారంలో ఎలాంటి రాజీ పడేది లేదని భోజనంలో ఎలాంటి లోటు లేకుండా చూసుకోవాలని తప్పిదం జరిగితే తగు చర్యలు తప్పవని ఆయన తెలియజేశారు.



**మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న మండల విద్యాశాఖ అధికారి**

## వాకాడు డిపో లో నూతన బస్సు ప్రారంభం



**వాకాడు మేజర్న్యూస్:** గూడూరు శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్ గురువారం సాయంత్రం వాకాడు డిపోకు చెందిన నూతన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు దువ్వూ రు మధు రెడ్డి, సన్నారెడ్డి విజయ శేఖర్ రెడ్డి, సన్నారెడ్డి ప్రసాద్ రెడ్డి, నందగోపాల్ రెడ్డి, బీజేపీ నాయకులు పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి,గూడూరు, చిలకూరు, కోట, వాకాడు,చిట్టమూరు, మండలాల టిడిపి నాయకులు, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను ప్రారంభించామని, ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్ ఎంబిబిఎస్ కోర్సులే కాకుండా డిగ్రీ కోర్సులతో అత్యున్నత కెరీర్ పొందే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు డిగ్రీ కోసం అభ్యసించడానికి ముందుకు రావాలని శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పూర్తయి వివిధ కోర్సుల్లో చేరడానికి వేచి చూస్తున్నా విద్యార్థులు డిగ్రీ కళాశాలలో లభిస్తున్న వివిధ కోర్సులను గుర్తించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని శ్రీకాళహస్తి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ కోరారు. శ్రీకాళహస్తిలోని మహిళా డిగ్రీ కళాశాలలో వివిధ కోర్సులతో పాటు బీబీఏ కోర్సును కూడా కొత్తగా విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చామని, విద్యార్థులు ఈ కోర్సులను అభ్యసించి తద్వారా తమ కెరీర్ ను ఉత్తమంగా తీర్చిదిద్దుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. తమ కళాశాలలో చదువుకున్న విద్యార్థులకు ఇంటర్ షిప్ తో పాటు ప్లేస్మెంట్ అవకాశాలు లభిస్తున్నాయని డిగ్రీ చదివిన విద్యార్థులకు ప్లేస్మెంట్ అవకాశాలు ఇప్పించి తద్వారా ఉత్తమ ఉద్యోగాలకు ఎంపిక అయ్యేవిధంగా తగిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఈ అవకాశాలను విద్యార్థులు ఉపయోగించుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రాజశేఖర్ సూచించారు. కళాశాలలో ఆధునిక లేబరేటరీ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ కళాశాలలో ఉన్న సదుపాయాలను గుర్తించి విద్యార్థులు ముందుకు వచ్చి అడ్మిషన్లు పొందాలని కోరారు.

## సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే ఫొటోలు ఆవిష్కరణ



**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** నూతనంగా కొలువు దీరిన ఎన్డీఏ ప్రభు త్వం భాగస్వామ్యం అయిన నేపథ్యంలో పెద్దలు బొజ్జల బృందమ్మ. బొజ్జల రిషితా రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్. శాసనసభ్యులు వెంకట సుధీర్ రెడ్డి ఫొటోలను ఆవిష్కరించారు. సంబంధిత ప్రభుత్వ ఆదేశాలు ప్రకారం వాటిని అమార్చాలని ప్రభుత్వ కార్యాలయ అధికారులకు శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ. బొజ్జల రిషితా రెడ్డిలు మాట్లాడుతూ నూతనంగా కొలువుతీరిన ఈ కొత్త ప్రభుత్వం గడిచిన మొదటి మాసం సందర్భంగా నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా నూతన సంస్కరణలకు నాంది పలుకుతూ అటు ముఖ్యమంత్రి ఇటు ఉప ముఖ్యమంత్రి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి నూతన ఒరవడికతో ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుడుతూ ప్రజాభిష్టం మేరకు ప్రజల మన్ననలు పొందుతూ దేవాలయంలో నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టడం మున్సిపల్ శాఖ పరిధిలోని ఆక్రమిత అక్రమ కట్టడాలకు చమర గీతం పాడడం ప్రాంతీయ వైద్యశాల నందు రోగులకు మెరుగైన నాణ్యమైన వైద్యం అందించడం హాస్టళ్లలో ఎస్సీ. ఎస్టీ. బీసీ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంతో ముందుకు పోతున్న సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యుల ప్రతిమలతో కూడిన ఫోటోలను ఆవిష్కరించడం ఆనందదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు వాకచర్ల గుర్రప్ప శెట్టి, టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్ నారాయణ, టౌన్ బ్యాంక్ మాజీ డైరెక్టర్ బాలు ఢిల్లీ బాబు, జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి షేక్ జిలాని భాష, కటికం సుబ్రహ్మణ్యం, పురుషోత్తం నాయుడు, వివేక్, రాకేష్, నవీన్,మల్లీ ఆచారి, శ్రీనివాసులు, కాసరం శీను, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రాక్వార్త్ పరిశ్రమలో కార్మికుల పిల్లల కోసం 'రాక్వర్త్' విద్యా భరోసా

**- 12 మంది విద్యార్థులకు రూ.9 లక్షల ఫీజు చెల్లింపు**



**శ్రీసిటీ,మేజర్ న్యూస్:** కార్మికుల ఉద్యోగ భద్రతకు పెద్దపీట వేస్తున్న శ్రీసిటీలోని రాక్వర్త్ పరిశ్రమ, కార్మికుల పిల్లల చదువులకు భరోసా కల్పిస్తోంది. 1వ తరగతి నుంచి ఇంజనీరింగ్ విద్య వరకు విద్యా ఫీజులు (పుస్తకాలు, వాహనం ఫీజుతో సహా) పూర్తిగా చెల్లిస్తూ పిల్లల చదువులను ప్రోత్సహిస్తోంది. ప్రైవేట్, కార్పొరేట్ సంస్థలలో చదువుతున్న వారికి సైతం సంపూర్ణ సాయం అందిస్తోంది. పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ శైలేష్ కుమార్, తన తల్లి జ్ఞాపకార్థం మీనాదేవి మెమోరియల్ ట్రస్ట్ పేరిట గత మూడేండ్లుగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. పరిశ్రమలో దిగువస్థాయి ఉద్యోగులకు, వారి సీనియారిటీ, కుటుంబ ఆర్థిక స్థితి ఆధారంగా ఎంపిక చేసి, వారి పిల్లలకు చేయూత ఇస్తున్నారు. ఈ ఏడాది 12 మంది విద్యార్థులకు ట్రస్ట్ ద్వారా ఫీజులు చెల్లించారు. రెండు రోజుల క్రితం పరిశ్రమ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాక్వర్త్ ఎండీ శైలేష్ కుమార్ ఈ ఏడాది ఫీజు చెల్లింపు రసీదులను పిల్లల తల్లితండ్రులకు అందచేశారు. లబ్ధిదారుల్లో సుప్రజ్ కుమార్ అనే ఇంజనీరింగ్ విద్యార్థికి రూ. 1.85 లక్షల ఫీజు చెల్లించారు. ఈ విద్యార్థి సమీప ఆర్ఎంకె ఇంజనీరింగ్ కళాశాలలో చివరి ఏడాది బిటెక్ చదువుతున్నాడు. వరదయ్యపాలెం మండలం నాగానందాపురం గ్రామానికి చెందిన ఇతని తండ్రి పోలయ్య గత 12 సంవత్సరాలుగా రాక్వర్త్ పరిశ్రమలో ఫోర్క్లిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్నాడు. పదేండ్లుగా ఆఫీస్ బాయ్ గా పనిచేస్తున్న వానెల్లూరు చెందిన గోపి కుమార్తె దీపిక శ్రీసిటీ చిన్మయ సిబిఎస్ఈ స్కూల్లో 5వ తరగతి చదువుండగా, ఆమెకు రూ. 85 వేల ఫీజు చెల్లించారు. ఇలాగే శ్రీసిటీ పరిసర గ్రామాలకు చెందిన 12 మంది విద్యార్థులకు మొత్తం రూ. 9 లక్షల రూపాయలను సాయం అందించారు. కంపెనీ చొరవను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ప్రశంసించారు. ఉద్యోగులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం రాక్వర్త్ నిబద్ధత నిజంగా అభినందనీయమంటూ ఆయన తన ప్రకటనలో పేర్కొన్నారు. సాయం అందుతున్న వారిలో ఎక్కువగా శ్రీసిటీ చుట్టు పక్కల గ్రామస్థులు ఉండడం సంతోషంగా ఉందన్నారు. శ్రీసిటీలోని ఇతర పరిశ్రమల యాజమాన్యాలు దీనిని స్ఫూర్తిగా తీసుకుని మరిన్ని మంచి కార్యక్రమాలతో ముందుకు సాగుతాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు.



## భూసార పరీక్షలతో ఎరువుల ఖర్చు ఆదా

**- వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ భాస్కరరావు**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా పంటలకు ఎరువులు వాడితే ఎరువులపై ఖర్చు బాగా తగ్గించవచ్చునని వ్యవసాయ శాఖ జిల్లా వనరుల కేంద్రం ఏడిఏ భాస్కరయ్య తెలిపారు. ఏర్పేడు మండలం యం డి. పుత్తూరులో ఆత్మ సహకారంతో భూసార పరీక్షలపై ఆయన రైతులకు శిక్షణ ఇచ్చారు. భూసార పరీక్షల ద్వారా నేల ఆరోగ్యం, పోషకాల అందుబాటు, లోపాల గురించి రైతులకు తెలుస్తుందని తెలిపారు. ఈ ఫలితాలను బట్టి నేల ఆరోగ్యం బాగుకు, లోపాలు సరిదిద్దడానికి చర్యలు తీసుకుంటే పంటలలో అధిక దిగుబడులు వస్తాయని వివరించారు. గ్రామంలోని చౌడు భూములకు జింకు, నానో డిఏపి ఎరువులు పంటపై స్ప్రే చేస్తే మంచి ఫలితం ఉంటుందని సూచించారు. వరి సాగులో చేపట్టవలసిన మేలైన సాగు పద్ధతులు, చీడల నివారణ గురించి జిల్లా వనరుల కేంద్రం ఏఓ వేణుగోపాలరావు రైతులకు వివరించారు. వరి సాగులో నానో ఎరువుల వాడకం సూక్ష్మ పోషకాల గురించి ఇఫ్కో క్షేత్ర అధికారి మణిచంద్ర తెలిపారు. మండల వ్యవసాయ అధికారి షణ్ముగం మండలంలో వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవల గురించి వివరించి వాటిని రైతులు ఉపయోగించు కోవాలని కోరారు. కార్యక్రమంలో రైతులతో పాటు గ్రామ సర్పంచి మోహన ప్రియ. వ్యవసాయ సహాయకురాలు భారతి. ఈ ప్రాంత రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం

**శ్రీకాళహస్తి, మేజర్న్యూస్:** నీట్ పరీక్ష రద్దు, పిహెచ్డి ప్రవేశానికి నెట్ స్కోరింగ్ విధానం రద్దు, ఇతర విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా జరిగే బంద్కు సంఘీభావంగా శ్రీకాళహస్తిలో బంద్ నిర్వహించారు, ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తిలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఇతర విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు, శ్రీకాళహస్తి పట్టణం పాఠశాలలు స్వచ్ఛందంగా పాఠశాలను మూసివేసి బందుకు సంఘీభావం తెలియజేశారు. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి నిందితులను కఠినంగా శిక్షించాలని, నీట్ పరీక్షలు రద్దుచేసి రాష్ట్రాలే పరీక్షలు నిర్వహించుకునే విధంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77 రద్దు చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలు అందించా లని, పరీక్షల్లో లోపాలో నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, నీట్ పరీక్షను రద్దు చేయాలని ఏపీ అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు.

